# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..




విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 253 మంగళవారం 26 మార్చి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# కాక రేపుతున్న రాజకీయం




ముగ్గురు నేతలకు కత్తిమీద సామే..

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న మాదిగ సామాజిక వర్గం ఓట్లను ఆకర్షణే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి.

దేశవ్యాప్తంగా ఎన్నికల అంశాలు నియోజకవర్గంలో ప్రభావం చూపే అవకాశం

రెండు పార్టీలు మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేతలనే అభ్యర్థులుగా బరిలోకి..

హైదరాబాద్

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి పోటీకి అభ్యర్థులు ఖరారయ్యారు. ఇక ప్రచారాన్ని హోరెత్తించనున్నారు మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు. ఇప్పటికే బీజేపీ అభ్యర్థిగా భరత్ ప్రసాద్ ప్రచారాన్ని ప్రారంభిచారు. తాజాగా బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు సైతం ఖరారు కావడంతో ప్రజల్లోకి వెళ్లేందుకు నేతలు ప్రణాళికలు రచిస్తున్నారు. కందనూలులో పార్లమెంట్ ఎన్నికల హడవిడి హోరెత్తనుంది. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనతో ఎన్నికల ముఖచిత్రం సరికొత్తగా రూపుదిద్దుకుంది. బీజేపీ నుంచి భరత్ ప్రసాద్, కాంగ్రెస్ నుంచి మల్లు రవి, బీఆర్ఎస్ నుంచి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు ఆయా పార్టీల్లో టికెట్ కోసం ఫైట్ జరగగా ఇప్పుడు అభ్యర్థిత్వాలు ఖరారు కావడంతో పోరు తారాస్థాయికి చేరింది. అందరికంటే ముందుగానే కమలం పార్టీ నాగర్ కర్నూల్ -మిగతా3లో

# ప్రజాక్షేత్రంలో కమలదండు




- 30 రోజుల ఎన్నికల ప్రణాళిక ఖరారు
- పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 6న పోలింగ్‌సెంటర్ వారీగా 'టిఫిన్ బైఠక్'ల నిర్వహణ
- నమో యాప్ ద్వారా చిన్నమొత్తం నిధులు (మైక్రో డొనేషన్స్) పొందేందుకు కృషి
- ప్రతి పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలలో ఎన్నికల కార్యాలయాలు ప్రారంభించడం
- ప్రతి పోలింగ్ బూత్‌లో 370 ఓట్లు (సుమారుగా పోలైన ఓట్లలో 50 శాతం) సాధించేందుకు కృషి
- ప్రతి బూత్‌ను పార్టీ బలాన్ని బట్టి ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించి బలోపేతానికి కృషి చేయాలి
- లోక్‌సభ అభ్యర్థి నేరుగా పాల్గొనేలా సమావేశాల నిర్వహణ

హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వచ్చే నెలరోజులకు (మార్చి25 - ఏప్రిల్ 25)పార్టీపరంగా చేపట్టాల్సిన కార్యాచరణను రాష్ట్ర బీజేపీ సిద్ధం చేసింది. పోలింగ్‌బూత్ స్థాయిల్లో మోదీ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందినవారు, మహిళా స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జీ)ను కలిసి వారిద్వారా వివిధవర్గాల మద్దతు కూడగట్టాలని నిర్ణయించింది. ఆదివారం పార్టీ కార్యాలయంలో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యకుడు జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర బీజేపీ పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ కన్వీనర్లు, ప్రభారీలు, మోర్చాల అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతోపాటు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జాతీయకార్యదర్శి సునీల్ బన్సల్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్, జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్, జాతీయ కార్యవర్గసభ్యులు ఈటల రాజేందర్, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, బీజేఎల్పీనేత ఏలేటి -మిగతా3లో

ప్రణీత్‌రావు ఫోన్ ట్యాపింగ్ కేసు..

# రిమాండ్ రిపోర్ట్‌లో సంచలనాలు

- స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు చెబితేనే చేశామని ప్రణీత్,
- ఈ కేసులో ఏ1గా ప్రభాకర్‌రావు
- ఏ2 ప్రణీత్‌రావు, ఏ3 రాధాకిషన్, ఏ4 భుజంగరావు, ఏ5 తిరుపతన్న, ఏ6 ప్రైవేట్ వ్యక్తి పేరు
- భుజంగరావు, తిరపతన్న ఇచ్చిన నెంబర్లను ప్రణీత్ ట్యాప్
- ఎన్నికల సమయంలో వందలాది రాజకీయ నేతలు, వారి కుటుంబసభ్యుల ఫోన్ల ట్యాప్
- రాజకీయ నేతలు కదలికలు, నిధుల సమీకరణపై దృష్టిపెట్టానని ప్రణీత్‌రావు వెల్లడి



హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రణీత్, భుజంగరావు, తిరుపతన్న రిమాండ్ రిపోర్ట్ బహిర్గతమైంది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు చెబితేనే చేశామని ప్రణీత్, భుజంగరావు, తిరుపతన్న తెలిపారు. 7 రోజుల విచారణలో ప్రణీత్‌రావు కీలక విషయాలు బయటపెట్టారు. -మిగతా3లో

మనవడితో కలిసి హోలీ వేడుకలు జరుపుకున్న

# సీఎం రేవంత్ రెడ్డి...

దేశవ్యాప్తంగా హోలీ పండుగ సంబరాలు

సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో హోలీ వేడుకలు



ఇవాళ హోలీ పండుగ కావడంతో దేశవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కాగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా కుటుంబ సభ్యులతో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యంగా, మనవడు రేయాన్స్ తో కలిసి హోలీ వేడుకలను ఆస్వాదించారు. మనవడి చిరునవ్వులు చూస్తూ రేవంత్ రెడ్డి మురిసిపోయారు. మనవడితో రంగులు పూయించుకుంటూ, తాను మనవడికి రంగులు పూస్తూ ఉల్లాసంగా కనిపించారు. ఈ సంబరాల్లో రేవంత్ రెడ్డి అర్ధాంగి గీతారెడ్డి కూడా పాలుపంచుకున్నారు. -3లో

## కేజ్రీవాల్‌కు మరిన్ని చిక్కులు..

- ఆప్ కు ఖలిస్థానీ గ్రూపులు రూ. 133 కోట్లు ఇచ్చాయన్న గురుపత్వంత్ సింగ్
- 2014-22 మధ్య ఖలిస్థానీ గ్రూపుల నుంచి ఆప్ కు నిధులు అందాయన్న గురుపత్వంత్
- టెర్రరిస్ట్ దేవీందర్ పాల్ సింగ్ ను విడిపిస్తానని కేజ్రీవాల్ హామీ ఇచ్చారని వ్యాఖ్య
- 2014లో న్యూయార్క్ లో ఖలిస్థానీ అనుకూలవాదులు, కేజ్రీవాల్ భేటీ అయ్యారని వెల్లడి

రుణమాఫీ ప్రకటించకపోతే..

# సచివాలయాన్ని ముట్టడిస్తాం

- రైతులను ఆదుకోని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని
- పంట రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకర్ల నుంచి వేధింపులు అధికమయ్యాయి
- రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని డిమాండ్
- ప్రభుత్వం పట్టించుకోకపోతే లక్షలాది రైతులతో సెక్రెటేరియట్‌ను ముట్టడిస్తాం
- మాజీ మంత్రి హరీష్ రావు.



# ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇప్పటివరకు 171 ఫోన్లు మిస్సింగ్..


**ఈడీపై ఆప్ మంత్రి ఆగ్రహం**

ఢిల్లీ: లిక్కర్ స్కాంలో ఆధారాలున్న మొబైల్ ఫోన్‌ని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మాయం చేశారంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపిస్తోంది. అయితే, ఈడీ వ్యాఖ్యల్ని ఆప్ తీవ్రంగా ఖండిస్తోంది.

కొద్ది రోజుల క్రితం లిక్కర్ కేసులో మొత్తం 36 మంది 170 ఫోన్లను మార్చారని, ధ్వంసం చేశారంటూ ఈడీ అధికారులు అభియోగాలు మోపారు. తాజాగా, అరవింద్ కేజ్రీవాల్ సైతం లిక్కర్ కేసుకు సంబంధించిన ఆధారాలున్న ఫోన్‌లను మాయం చేశారని ఈడీ చెప్పినట్లు సమాచారం. దీంతో లిక్కర్ కేసులో ఇప్పటి వరకు 171 ఫోన్ మాయమైనట్లు జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి.

ఈడీ బీజేపీ రాజకీయ భాగస్వామి

ఈడీ అధికారులు సీఎం కేజ్రీవాల్ ఫోన్ గురించి పై విధంగా మాట్లాడడంపై ఢిల్లీ ఆప్ మంత్రి అతిషి ఆగ్రహం వ్యక్తం




చేశారు. లిక్కర్ కేసులో విచారణ 'బీజేపీ కార్యాలయం నుంచే జరుగుతోంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 'బీజేపీకి రాజకీయ భాగస్వామి' అని మండిపడ్డారు.

ఈడీ బీజేపీ అనుబంధం సంస్థ కాదు

దేశంలోని రాజ్యాంగం, చట్టం మీకు కొంత శక్తిని ఇచ్చాయని అన్నారు. దర్యాప్తు అధికారులు రాజ్యాంగాన్ని ఉల్లంఘించవద్దని కోరారు. ఈడీ బీజేపీకి అనుబంధ సంస్థ కాదు. దేశ చట్టాల రూపొందించిన స్వచ్ఛంద దర్యాప్తు సంస్థ అని సూచించారు. లిక్కర్ కేసు గురించి అధికారులు ఏదైనా చెప్పాలంటే ముందు ఛార్జిషీట్ దాఖలు చేయాలి. చెప్పాలనుకుంది న్యాయమూర్తి ముందే చెప్పాలి అని అన్నారు.

ఏ ఫోన్ వాడానో గుర్తులేదు

కాగా, రెండేళ్ల క్రితం మద్యం పాలసీ రూపొందించే సమయంలో ఏ ఫోన్ వాడారో చెప్పాలంటూ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ని ఈడీ అధికారులు సుమారు 4 గంటల పాటు విచారించారు. అయితే ఈ విచారణంలో ఆ సమయంలో తాను ఏ ఫోన్ వినియోగించింది గుర్తు లేదని చెప్పారని, ఆ ఫోన్‌లో లిక్కర్ స్కాంతో సంబంధం ఉన్న సమీర్ మహేంద్రుతో మాట్లాడారని ఈడీ సంబంధిత వర్గాలు తెలిపాయి.

# పొలిటికల్ సర్కిళ్లలో ఒకటే చర్చ.. ఎవరీ 'రాజమాత'

**కోల్‌కతా:** పార్లమెంటులో డబ్బులకు ప్రశ్నలడిగిన వ్యవహారంలో ఎంపీ సభ్యత్వం కోల్పోయిన తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) నేత మహువా మొయిత్రా లోక్‌సభ ఎన్నికల బరిలో దిగుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణా నగర్ లోక్‌సభ స్థానం నుంచి టీఎంసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మరి ఈసారి మహువా గెలుస్తారా? లేదా? అనే సంగతి పక్కన పెడితే.. ఆమెపై పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి రాజమాత అమ్రితా రాయ్‌కి గురించి పొలిటికల్ సర్కిళ్లలో ఒకటే చర్చ మొదలైంది. ఇంతకీ ఈ రాజమాత ఎవరు? కృష్ణా నగర్ లోక్‌సభ నియోజవర్గంలో మొత్తం 14 సార్లు లోక్‌సభ ఎన్నికలు జరగ్గా.. ఆ ఎన్నికల్లో బీజేపీ 1999 ఒక్కసారి మాత్రమే విజయం సాధించింది. నాటి నుంచి ఆ నియోజకవర్గంలో కమలం గెలుపు కత్తిమీద సాములా మారింది. అయితే ఈ సారి లోక్‌సభ ఎన్నికల్లో గెలవాలనే పట్టుదలతో ఉన్న కమలం.. మహువా మొయిత్రా మీద ఏరికోరి అమ్రితా రాయ్‌ని నిలబెట్టింది. బీజేపీ 111 అభ్యర్థులతో ఐదువ జాబితాను విడుదల చేసింది. అందులో కృష్ణా నగర్ లోక్‌సభ స్థానం బీజేపీ అభ్యర్థిగా రాజమాత అమ్రితా రాయ్‌ని ఖరారు చేసింది.

**అమ్రితా రాయ్ ఎవరు?**

\అమ్రితా రాయ్ కృష్ణానగర్ రాజకుటుంబానికి చెందినవారు. నియోజకవర్గానికి చెందిన 'రాజ్‌బరీ రాజమాత' (రాచరికపు రాణి తల్లి) గా ప్రసిద్ధి \మొయిత్రాకు పోటీగా బీజేపీ రాజ మహారాజా కృష్ణచంద్ర కుటుంబ సభ్యులను పోటీకి దించవచ్చని ఊహాగానాలు ఊపందుకున్న తర్వాత బీజేపీ ఢిల్లీ అధిష్టానం అమ్రితారాయ్‌ని కృష్ణానగర్ అభ్యర్థిగా ప్రకటించింది. ఈ ఏడాది మార్చి 20న పశ్చిమ బెంగాల్ బీజేపీ నేత, సువేందు అధికారి సమక్షంలో రాయ్ అధికారికంగా బీజేపీలో



చేరారు. పలు నివేదికల ప్రకారం.. కృష్ణా నగర్ జిల్లా నాయకత్వమే మొదట అమ్రితా రాయ్‌ను లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దించేతే ఎలా ఉంటుందనే ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. ఆ తర్వాతే కమలం పెద్దలు రంగంలోకి దిగారు. ముఖ్యంగా, కృష్ణనగర్ లోక్‌సభ అభ్యర్థిగా మహారాజా కృష్ణ చంద్ర రాయ్ రాజమహల్ నుంచి తొలిసారి రాజకీయాలతో అనుసంధానించారు. రాష్ట్రంలో వీరి వారసత్వం హవా నేటికీ కొనసాగుతుంది. ఆమె అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన తర్వాత రాయ్ మాట్లాడుతూ "నాడియా చరిత్రకు రాజు కృష్ణచంద్ర చేసిన కృషి గురించి అందరికి తెలుసు. చరిత్రలో కృష్ణానగర్ రాజకుటుంబం పాత్ర ఇప్పటికీ అందరికీ గుర్తుండిపోతుంది. నేను ఎన్నికల రంగంలోకి రాచరికపు కోడలుగా కాకుండా సాధారణ ప్రజల గొంతుకగా నిలిచాను. ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాను అని వ్యాఖ్యానించారు. వెస్ట్ బెంగాల్‌లో మొత్తం 42 లోక్‌సభ స్థానాలకు బీజేపీ మొత్తం 38 మధ్య అభ్యర్ధులను ఖరారు చేసింది. ఐదవ జాబితాలో 19 మంది లోక్‌సభ అభ్యర్థులను ప్రకటించింది.

# భార్యకు టికెట్ ఇవ్వలేదని ఎమ్మెల్యే రాజీనామా

తన భార్యకు సీటవ్వలేదని ఓ ఎమ్మెల్యే పార్టీకి రాజీనామా చేసిన ఘటన అస్సాంలో చోటు చేసుకుంది. లఖింపూర్ జిల్లాలోని నౌబోయిచా నియోజకవర్గ ఎమ్మెల్యే భరత్ చంద్ర నారా.. తన భార్యకు లోక్‌సభ టికెట్ నిరాకరించడంతో తక్షణమే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. లఖింపూర్ పార్లమెంటరీ నియోజకవర్గానికి తన సతీమణి, మాజీ ఎంపీ రాణీ నారాకు పార్టీ టికెట్ నిరాకరించడంతో భరత్ చంద్ర నారా రాజీనామా చేశారు. ఏప్రిల్ 19న ఇక్కడ లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఈమేరకు ఆదివారం సాయంత్రం భరత్ చంద్ర నారా తన రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు పంపారు. భరత్ చంద్ర నారా రాజీనామాను అస్సాం సీఎల్‌పీ నాయకుడు దేబబ్రత



సైకియా ధ్రువీకరించారు. అంతకుముందు నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎం హిమంత బిస్వా శర్మ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు. వీరిలో ఒక ఎమ్మెల్యే షెర్మాన్ అలీ అహ్మద్ సస్పెండ్ అయ్యారు. మిగిలిన శాసనసభ్యులు శశికాంత దాస్, సిద్ధిక్ అహ్మద్, కమలాఖ్య డే పుర్కాయస్థ, బసంత దాస్‌లు మాత్రం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయలేదు. అస్సాంలోని 14 లోక్‌సభ నియోజకవర్గాలకు మూడు దశల్లో ఏప్రిల్ 19, ఏప్రిల్ 26, మే 7 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి. 2014 లోక్‌సభ ఎన్నికల్లో అస్సాంలోని 14 స్థానాల్లో బీజేపీ 7 స్థానాలను కైవసం చేసుకుంది. కాంగ్రెస్, ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ చెరో మూడు స్థానాలను దక్కించుకున్నాయి. 2019 ఎన్నికల్లో బీజేపీ తన సీట్ల సంఖ్యను తొమ్మిదికి పెంచు?కోగలిగింది. కాంగ్రెస్ తన మూడు స్థానాలను నిలుపుకొంది. ఏఐయూడీఎఫ్ ఒక్క సీటును మాత్రమే గెలుచుకుంది.

# లోక్‌సభ ఎన్నికలు.. ప్రచారంలో ప్రత్యర్థులు ఎదురుపడితే

**దిస్పూర్ :** లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆయా పార్టీల నేతలు తమ ప్రచార పర్వాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. అయితే ఈ ప్రచారంలో ఒకేసారి రెండు ప్రత్యర్థి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎదురు పడితే ఎలా ఉంటుంది. అచ్చం ఇక్కడా అదే జరిగింది. మరి ఆ తర్వాత ఏమైంది. అస్సాం దిబ్రూఘర్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్, 'ఇండియా' బ్లాక్ కూటమి అభ్యర్థిగా లూరింజ్యోతి గొగోయ్ పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎన్నికల్లో తమను గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. ఈ తరుణంలో అస్సాం దిబ్రూఘర్ జిల్లా హల్దీబారి నగర్ థాన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖోవాంగ్‌లోని హల్దీబారి నఘర్ థాన్ అనే ప్రార్థనా స్థలంలో కలిసి కనిపించారు. అనుకోకుండా జరిగిన ఈ హఠాత్పరిణామానికి ఇరువురు నేతలు ఆశ్చర్యపోయినా అతని మోముపై చిరునవ్వు చిందించారు.

**'నమస్తే అన్నా'..'బాగున్నావా తమ్మీ'**

రాజకీయాల్లో ప్రత్యర్థులు కామన్. పార్టీల మధ్య, నేతల మధ్య కూడా విమర్శలు కామన్. అయితే.. ఇవి హద్దుల్లోనే ఉన్నాయనే సంకేతాలిచ్చారు ఇరు పార్టీల లోక్‌సభ అభ్యర్థులు. నిత్యం నువ్వెంత అంటే.. నువ్వెంత అనుకునే రాజకీయ నాయకులు కాస్త ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. నమస్తే అన్నా అంటే.. బాగున్నావా



తమ్మీ అంటూ షేక్ హ్యాండ్ ఇచ్చి పుచ్చుకుంటూ క్షేమ సమాచారం గురించి తెలుసుకున్నారు. అంతేకాదు పక్కపక్కనే కూర్చుని టీ తాగుకుంటూ ఎన్నికల ప్రచారం ఎలా జరుగుతుందంటూ మాట్లాడుకోవడం ఎన్నికల సిత్రాలు స్థానికుల్ని ఆకట్టుకుంటున్నాయి.

**విద్యార్థి సంఘానికి అధ్యక్షులుగా**

బీజేపీ అభ్యర్థి సర్బానంద సోనోవాల్, అస్సాం జాతీయ పరిషత్ (ఏజేపీ) అధ్యక్షుడు లూరింజ్యోతి గొగోయ్‌లు సీనియర్, జూనియర్. వారిద్దరూ గతంలో అస్సాంలోని పురాతన విద్యార్థి సంఘమైన ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్ (ఏఏఎస్‌యూ) అధ్యక్షులుగా పనిచేశారు.

**సోనావాల్ మా సీనియరే**

'ఈ సందర్భంగా లూరింజ్యోతి గొగోయ్ మాట్లాడుతూ.. మేం ఒకరికొకరం శుభాకాంక్షలు చెప్పుకున్నాం. ఇది ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మేం ఇక్కడ పనిచేస్తున్నాం. ప్రత్యర్థులమే అయినా మేం విద్యార్థి సంఘంలో కలిసి పనిచేశాం. అతను (సోనావాల్‌ని ఉద్దేశిస్తూ) మా సీనియర్ అంటూ సంభాషించారు. కాగా, డిబ్రూగఢ్ నియోజకవర్గంలో మొదటి దశలో ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది.

## నామినేషన్ దాఖలు చేసి బయటకు వచ్చిన తమిళసై..

కొద్దిసేపటి తర్వాత జరిగిన పరిణామంతో అందరూ షాక్!

తమిళసై సౌందరాజన్‌కు సౌత్ చెన్నై ఎంపీ టికెట్ కేటాయించిన బీజేపీ

సోమవారం నామినేషన్ వేసిన తెలంగాణ మాజీ గవర్నర్

అదే సమయంలో అక్కడికి వచ్చిన డీఎంకే మహిళ నేత తమిజాచి తంగపాండియన్

ఇద్దరు మహిళా నేతలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆప్యాయంగా పలకరించుకున్న వైనం



తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తమిళసై సౌందరాజన్ బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో బీజేపీ ఆమెకు సౌత్ చెన్నై ఎంపీ టికెట్ కేటాయించింది. ఇక తమిళనాడులో మొదటి విడతలో ఎన్నికలు జరగనుండగా నేటి (సోమవారం) నుంచి భారీ సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తమిళిసై కూడా ఇవాళ తన నామినేషన్ వేశారు. అలా ఆమె నామినేషన్ దాఖలు చేసి, బయటకు వస్తున్న సమయంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. అదే సమయంలో తన సమీప ప్రత్యర్థి అయిన డీఎంకే మహిళా నేత తమిజాచి తంగపాండియన్ నామినేషన్ వేసేందుకు అక్కడికి వచ్చారు. దాంతో ఇద్దరు నేతలు ఒకరికి ఒకరు ఎదురుపడ్డారు. అంతే.. ఇద్దరు నవ్వుతూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, అప్యాయంగా పలకరించుకున్నారు. అది చూసిన అక్కడున్నవారంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు. ప్రస్తుతం రాష్ట్రంలో డీఎంకే, బీజేపీ మధ్య తీవ్ర రాజకీయ పోరు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇలాంటి సమయంలో వారిద్దరూ అలా ఆప్యాయంగా పలకరించుకోవడం అందరినీ కొద్దిసేపు విస్మయానికి గురి చేసింది.

## 'నేను సైన్స్ టాపర్‌ని.. కోవిడ్ వైరస్‌కే వణుకు పుట్టించాను'

ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో తన పార్టీని విలీనం చేసి కాంగ్రెస్ నేతగా మారిన బిహార్‌కు చెందిన పప్పు యాదవ్ ఆసక్తికర వ్యాఖ్యలతో తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా ఆయన కోవిడ్‌కి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'న్యూస్ 24'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పప్పు యాదవ్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో మహమ్మారికి



అందరూ భయపడుతుంటే తాను మాత్రం ఆ వైరస్‌నే భయపెట్టానని పేర్కొన్నారు. 'కోవిడ్ సమయంలో మాస్క్, చేతికి గ్లోవ్స్ ధరించని ఏకైక వ్యక్తిని నేనే. నేను సైన్స్ టాపర్‌ని' అన్నారాయన. బిహార్ నుంచి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న పప్పు యాదవ్ ప్రపంచ రాజకీయాలు, తత్వాలు, ఆర్థిక వ్యవస్థతో సహా తనకు అన్ని విషయాలు తెలుసునని పేర్కొన్నారు. పప్పు యాదవ్ 2015 బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నితీష్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్ కూటమికి వ్యతిరేకంగా 2015లో జన్ అధికార్ పార్టీని స్థాపించారు. పప్పు యాదవ్‌ను బిహార్ బాహుబలిగా వ్యవహరిస్తారు. ఆయన ఇటీవలే తన జన్ అధికార్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి అధికారికంగా ఆ పార్టీలో చేరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆయన బిహార్‌లోని పూర్నియా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు.

## కేజ్రీవాల్ కు మరిన్ని చిక్కులు..

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈడీ కస్టడీలో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను కొత్త సమస్యలు చుట్టుముడుతున్నాయి. కేజ్రీవాల్ పై పంజాబ్ వేర్పాటువాద నేత గురుపత్వంత్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. ఖలిస్థానీ గ్రూపుల నుంచి 2014 - 2022 మధ్యకాలంలో ఆమ్ ఆద్మీ పార్టీ రూ. 133.54 కోట్ల నిధులను స్వీకరించిందని ఆయన తెలిపారు. తమకు ఆర్థికసాయం చేస్తే జైల్లో ఉన్న టెర్రరిస్ట్ దేవీందర్ పాల్ సింగ్ ను విడిపిస్తానని కేజ్రీవాల్ ఆఫర్ ఇచ్చారని చెప్పారు. 1993లో జరిగిన ఢిల్లీ బాంబు పేలుళ్లలో దేవీందర్ పాల్ ఉన్నారు. ఈ పేలుళ్లలో తొమ్మిది మంది చనిపోగా... మరో 31 మంది గాయపడ్డారు. గరుపత్వంత్ సింగ్ కు అమెరికా, కెనడాలకు చెందిన ద్వంద్వ పౌరసత్వం ఉంది. ఖలిస్థానీ ఉద్యమ నేతగా ఆయన కీలక పాత్రను పోషిస్తున్నారు. 2014లో న్యూయార్క్ లోని రిచ్ మండ్ హిల్ లో కేజ్రీవాల్, ఖలిస్థానీ అనుకూలవాదుల మీటింగ్ జరిగిందని గురుపత్వంత్ తెలిపారు. ఆర్థికసాయం చేస్తే... దీనికి బదులుగా దేవీందర్ పాల్ సింగ్ ను విడిపిస్తానని కేజ్రీవాల్ ప్రామిస్ చేశారని చెప్పారు. కేజ్రీవాల్ పై గురుపత్వంత్ ఆరోపణలు చేయడం ఇదే తొలిసారి కాదు. జనవరిలో ఆయన మాట్లాడుతూ... అమెరికా, కెనడాలో ఉన్న ఖలిస్థానీ మద్దతుదారుల నుంచి కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ 6 మిలియన్ డాలర్ల విరాళాలను అందుకున్నారని ఆరోపించారు.



## కాంగ్రెస్ ఆరో జాబితా విడుదల

**ఢిల్లీ:** లోక్ సభ ఎన్నికలకు మరో 5 మంది అభ్యర్థులతో ఆరో జాబితాను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు అభ్యర్థుల జాబితాను ఏఐసిసి ఎక్స్ వేదికగా విడుదల చేసింది. రాజస్థాన్ నుంచి నలుగురు, తమిళనాడు నుంచ ఒకరి ఎంపిక చేసింది కాంగ్రెస్ పార్టీ. గత ఐదు జాబితాల్లో 186 మంది అ?భ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్.. తాజా జాబితాతో మొత్తం ఇప్పటివరకు 190 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి నట్లైంది. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి ఎటువంటి కేటాయింపులు లేవు.

**రాజస్థాన్**

అజ్మీర్- రామచంద్ర చౌదరీ

రాజ్‌సమంద్- సుదర్శన్ రావత్

బిల్‌వారా- డా. దమోదర్ గుర్జార్

కోటా- ప్రహ్లాద్ గుంజాల్

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. యూఎస్ నుంచి ప్రభాకర్‌రావు రియాక్షన్ ఇది!

**హైదరాబాద్:** తెలంగాణలో పలు సంచలనాలతో రాజకీయ ప్రకంపనలకు సిద్ధం కాబోతోంది ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం. అయితే.. ఈ మొత్తానికి ప్రధాన సూత్రధారి అయిన ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఓ ఉన్నతాధికారికి 'టచ్'లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రణీత్‌రావుపై వేటు.. అరెస్ట్ తర్వాత పత్తా లేకుండా పోయిన ప్రభాకర్‌రావు ఓ ఉన్నతాధికారితో సంభాషణ జరిపినట్లు తాజా సమాచారం. మా ఇళ్లలో ఎందుకు సోదాలు నిర్వహిస్తున్నారు? అని ఆ సందర్భంలో ఆయన సదరు ఉన్నతాధికారిని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. "ఎంతైనా మనం మనం పోలీసులం ఒకటి. ఇప్పుడు ప్రభుత్వం చెబితే మీరు ఎలా చేస్తున్నారో.. గత ప్రభుత్వంలో మేం కూడా అలాగే చేశాం" అని ప్రభాకర్‌రావు వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. అంతేకాదు తాను కేన్సర్ చికిత్స కోసం అమెరికా వచ్చానని.. జూన్ లేదంటే జులైలో తిరిగి హైదరాబాద్‌కు వస్తానని చెప్పినట్లు సమాచారం. అయితే ప్రభాకర్‌రావు అడిగిన కొన్ని ప్రశ్నలకు సదరు ఉన్నతాధికారి స్పందించకుండా.. మీరు ఏదైనా చెప్పదల్చుకుంటే అధికారిక మెయిల్‌కు సమాధానం రాసి పంపాలని సూచించారట. దీంతో.. ప్రభాకర్‌రావు సమాధానం చెప్పకుండా ఫోన్ పెట్టేసినట్లు తెలుస్తోంది. దర్యాప్తు వివరాల ప్రకారం.. నాటి ప్రతిపక్ష నేత రేవంత్‌రెడ్డిపై నిఘా వేయాలని ప్రభాకర్‌రావు ఆదేశించడంతో ఎస్ఈబీ డీఎస్పీ ప్రణీత్‌రావు



రంగంలోకి దిగారు. రేవంత్ ఇంటి సమీపంలోనే ప్రణీత్ ఆఫీస్ ఏర్పాటు చేసుకున్నారు. రేవంత్ కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ పరిణామాలపై ఆరాలు తీశారు. ఈ మొత్తం వ్యవహారంలో తిరుపతన్న, భుజంగరావు(తాజాగా అరెస్టైన అదనపు ఎస్పీలు) కీలకంగా వ్యవహరించారు. తిరుపతన్న ఆ డేటాను ఎప్పటికప్పుడు ప్రభాకర్‌రావుకు పంపించారు. అయితే.. ప్రభుత్వం మారుతుందన్న సంకేతాలు రావడంతో మొత్తం హార్డ్‌డిస్క్‌లు, సేకరించిన సమాచారాన్ని ధ్వంసం చేయాలని ప్రణీత్‌కు ప్రభాకరే సూచించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటపడడం.. ప్రణీత్‌రావుపై సస్పెన్షన్ వేటు పడడంతో అప్రమత్తమైన ప్రభాకర్‌రావు ఫ్యామిలీ ట్రిప్ పేరిట చెన్నైకి చేరి.. అటు నుంచి అటే అమెరికాకు వెళ్లారు.

ఇక.. ప్రభాకర్‌రావు నేతృత్వంలోనే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిచిందని ప్రణీత్‌రావు వాంగ్మూలం ఇవ్వడంతో ఈ మాజీ పోలీస్ అధికారిపై లుక్‌అవుట్ నోటీసులు జారీ అయ్యాయి కూడా. ప్రభాకర్ రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు పేర్లను ఎఫ్ఐఆర్లో పోలీసులు చేర్చారు. ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్‌లో ప్రభాకర్ రావు, రాధా కిషన్ రావులే కీలక సంస్థ దారులు... ఆ ఇద్దరూ చెప్తేనే ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ చేసిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రభాకర్ రావుకు ప్రణీత్ రావు అందించేవారు. రాజకీయ నాయకులు, వ్యాపారుల ఫోన్ నెంబర్లను ప్రణీత్ రావుకు ప్రభాకర్ రావు, రాధా కిషన్ ఇచ్చేవారని తేలింది. ఇక.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రణీత్‌రావు పేరును ఏ2గా చేర్చింది దర్యాప్తు బృందం. ఆయన ఇచ్చిన సమాచారం ప్రకారం.. ప్రభాకర్ రావు అండ్ టీం.. కేవలం విపక్ష నేతల ఫోన్లే కాదు.. వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేసింది. ఈ జాబితాలో 36 మంది ప్రముఖ రియల్ ఎస్టేట్ బిల్డర్లు, ప్రముఖ జ్యువెల్లరీ వ్యాపారులతో పాటు హవాలా వ్యక్తులు సైతం ఉన్నారు. ప్రణీత్‌రావు, తిరుపతన్న, భుజంగరావులు వాళ్ల ఫోన్లను ట్యాప్ చేసి.. బ్లాక్‌మెయిల్ చేసి భారీగా డబ్బు గుంజినట్లు నిర్ధారణ అయ్యింది.

# రుణమాఫీ ప్రకటించకపోతే.. సచివాలయాన్ని ముట్టడిస్తాం

రాష్ట్రంలో రైతులను ఆదుకొని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. పంట రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకర్ల నుంచి వేధింపులు అధికమయ్యాయని, రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే లక్షలాది రైతులతో సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. సాగునీరు లేక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పంటలు ఎండిపోతుంటే రైతన్నలు కన్నీటి పర్యంతమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ గత పదేళ్లలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదని రైతులే చెబుతున్నారని పేర్కొన్నారు. రైతులు కష్టాల్లో ఉంటే బ్యాంకుల వాళ్లు అప్పులు చెల్లించాలని రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నోటీసులు జారీ చేస్తున్నారు. బకాయిలు కట్టకపోతే ఆస్తులు జప్తు చేస్తామని బెదిరిస్తున్నారని, రజాకార్లను తలపించేలా వాళ్లు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రికి మాత్రం ఈ విషయం పట్టడం లేదని ఇతర పార్టీల నుంచి చేరికలపై తప్ప రైతుల గురించి ఆయనకు ఆలోచన లేదని దుయ్యబట్టారు. ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలి సంతకం రుణమాఫీపైనే పెడతానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చి 100



పూర్తయినా దీనిపై నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. రైతులకు ఇచ్చిన 4 హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని ధ్వజమెత్తారు హరీష్ రావు. కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు, వరి పంటకు క్వింలాటల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామమని చెప్పి అమలు చేయలేదని విమర్శించారు. రైతు రుణాలు తెచ్చుకోండి అధికారంలోకి రాగానే మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఎందుకు మాఫీ చేయలేదని ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ ప్రకటించాలని, లేదంటే రైతులు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. 'నిన్నటి వరంగల్ పర్యటన లో రైతుల కన్నీళ్ళు కష్టాలు కనిపించాయి. అక్కడ కొంత మంది ఎన్ని బోర్లు వేసినా నీళ్ళు రావటం లేదని, లక్షలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితులు లేవు. ఇప్పుడు కనీసం మా తాండాల్లో తాగు నీరు కూడా రావటం లేదని ఆవేదన చెప్తున్నారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఉంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. ఓ సమీక్ష లేదు, పరామర్శ లేదు. అటెన్షన్ డైవర్షన్ చేస్తూ రాజకీయాలు చేస్తోంది ప్రభుత్వం. చేరికల మీద దృష్టి పెట్టిన ప్రభుత్వం ఒక్క రైతును కూడా పరామర్శించలేదు. పంటలు ఎండిపోయి, రైతుబంధు రాక, వడగళ్ల వానతో పంటలు నష్టపోతుంటే అప్పులు కట్టాలని బ్యాంకులు రైతులను వేధిస్తున్నారు. కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. రైతులకు విజ్ఞప్తి చేస్తున్నాం. అప్పులు కట్టొద్దు.. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. అధికారులు వేధిస్తే.. మా దృష్టికి తీసుకొస్తే మీకు అండంగా ఉంటాం. రుణమాఫీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ పోరాడుతోంది. రేపటి నుంచి బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు రైతుల పంట పొలాలకు వెళ్లి పంట నష్టం, రైతుల కష్టాలు రిపోర్ట్ తయారు చేసి పార్టీ కార్యాలయానికి పంపండి. రైతుల గోస ప్రభుత్వానికి తెలియజేయాలి' అని పేర్కొన్నారు.

# ప్రజాక్షేత్రంలో కమలదండు

-మొదటి పేజి తరువాయి

మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ తివారీ పాల్గొన్నారు.

**నేతల తీరుపై సునీల్‌బన్సల్ అసంతృప్తి !**

అన్ని పార్టీల కంటే ముందుగానే బీజేపీ అభ్యర్థులను ప్రకటించినా, ఆశించినస్థాయిలో జనాల్లోకి వెళ్లలేదని బీజేపీ నేతలపై ఆ పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి సునీల్‌బన్సల్ అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. డిజిటల్ వ్యాన్స్ ఇచ్చాం. అయినా ఎక్కడా తిరగట్లేదు..ఇలా చేస్తే ఎలా అని ప్రశ్నించినట్టు సమాచారం. 'ప్రతి బూత్‌లో అధికంగా ఓట్లు వస్తేనే.. పార్లమెంట్ స్థానాలు గెలుస్తాం. మనకు ఇంకా టైం ఉంది. ఇప్పటికైనా స్పీడప్ చేయాలి. అలా అయితేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని చెప్పినట్టు తెలిసింది.

పదాధికారుల భేటీలో తీసుకున్న నిర్ణయాలు

పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 6న పోలింగ్‌సెంటర్ వారీగా 'టిఫిన్ బైఠక్'ల నిర్వహణ నమో యాప్ ద్వారా చిన్నమొత్తం నిధులు (మైక్రో డొనేషన్స్) పొందేందుకు కృషి

ప్రతి పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలలో ఎన్నికల




కార్యాలయాలు ప్రారంభించడం ప్రతి పోలింగ్ బూత్‌లో 370 ఓట్లు (సుమారుగా పోలైన ఓట్లలో 50 శాతం) సాధించేందుకు కృషి

ప్రతి బూత్‌ను పార్టీ బలాన్ని బట్టి ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించి బలోపేతానికి కృషి చేయాలి

లోక్‌సభ అభ్యర్థి నేరుగా పాల్గొనేలా సమావేశాల నిర్వహణ

లోక్‌సభ, అసెంబ్లీ స్థాయిల్లో ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ భేటీలు తరచు నిర్వహించి, ప్రచార కార్యక్రమాల ముమ్మరం

గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని స్థా యిల్లో కొత్తవారిని పార్టీలోకి ఆహ్వానించడం

వివిధ మోర్చాలు.. ముఖ్యంగా యువమోర్చా%--% మొదటిసారి ఓటేస్తున్న యువతను ఆకర్శించే విధంగా, కిసాన్‌మోర్చా%--% రైతులలో, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మోర్చాలు%--% ఆయా వర్గాలతో నిరంతర సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీకి అధిక ఓట్లు వచ్చే విధంగా కృషి చేయడం

నామినేషన్ల దాఖలు పూర్తయ్యే దాకా ప్రతి లోక్‌సభ సెగ్మెంట్‌లో విస్తృతస్థాయి సమావేశాల ఏర్పాటు

బూత్‌స్థాయిలో పార్టీ పటిష్టతకు ప్రతి నాయకుడు తన పోలింగ్ బూత్‌లో కోఆర్డినేటర్‌గా పనిచేయాలి

నామినేషన్ల దాఖలులోపు బూత్ స్థాయిలో ఓటర్ల లిస్ట్‌పై అవగాహన కల్పించుకోవాలి

ఎన్నికలలోపు ప్రతి ఓటరును కనీసం మూడుసార్లు కలిసేవిధంగా కార్యాచరణ రూపొందించాలి

# కాక రేపుతున్న రాజకీయం..

-మొదటి పేజి తరువాయి

అభ్యర్థిని ప్రకటించి ప్రచారాన్ని సైతం ప్రారంభించింది. ఎంపీ రాములు కుమారుడు, కల్వకుర్తి జడ్పీటీసీ భరత్ ప్రసాద్ తొలిసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఎన్నికల సంగ్రామంలోకి దిగారు. మరోవైపు కాంగ్రెస్ నుంచి సీనియర్ నేత మల్లు రవి చివరిసారిగా బరిలో నిలుస్తున్నారు. ఇప్పటికే ఇదే స్థానం నుంచి రెండు సార్లు ఎంపీగా విజయం సాధించిన చరిత్ర ఆయనకు ఉంది. ఇక ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సైతం తొలిసారి పార్లమెంట్ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు.

ఆ సామాజిక వర్గం ఓట్లే కీలకం:

రిజర్వ్ స్థానం కావడంతో ప్రధాన పార్టీలు అచితూచి అడుగులు వేస్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న మాదిగ సామాజిక వర్గం ఓట్లను ఆకర్షణే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు పార్టీలు మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేతలనే అభ్యర్థులుగా బరిలోకి దింపాయి. కాంగ్రెస్ పార్టీ మాత్రం రాష్ట్రంలో అధికారంలో ఉండడం, పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో 5చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బలం, అలాగే మల్లు రవికి నియోజకవర్గంతో ఉన్న అనుబంధాన్ని విశ్వసిస్తూ అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాలు, దేశవ్యాప్తంగా ఎన్నికల అంశాలు నియోజకవర్గంలో ప్రభావం చూపే అవకాశం ఉంది. తండ్రి అడుగుజాడలో తొలిసారి పార్లమెంట్ లో అడుగు పెట్టాలని బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధమయ్యారు. అటూ మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రాజకీయ భవిష్యత్?కు ఈ ఎన్నిక కీలకం కానుండడంతో ఆయన ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. చివరిసారి బరిలో ఉంటానని చెబుతున్న మల్లు రవి సైతం విజయంపై ధీమాగా కనిపిస్తున్నారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో వస్తున్న మార్పులు నాగర్ కర్నూల్?లో తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. రిజర్వ్ స్థానం కావడంతో ఆ వర్గాల ఓట్లను ఆకర్షించేందుకు పార్టీలు ప్రత్యేక కార్యచరణ చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి.

## మనవడితో కలిసి హెూలీ వేడుకలు జరుపుకున్న సీఎం రేవంత్ రెడ్డి...



ఇవాళ హెూలీ పండుగ కావడంతో దేశవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కాగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా కుటుంబ సభ్యులతో కలిసి హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యంగా, మనవడు రేయాన్స్ తో కలిసి హెూలీ వేడుకలను ఆస్వాదించారు. మనవడి చిరునవ్వులు చూస్తూ రేవంత్ రెడ్డి మురిసిపోయారు. మనవడితో రంగులు పూయించుకుంటూ, తాను మనవడికి రంగులు పూస్తూ ఉల్లాసంగా కనిపించారు. ఈ సంబరాల్లో రేవంత్ రెడ్డి అర్ధాంగి గీతారెడ్డి కూడా పాలుపంచుకున్నారు. సీఎం ఇంట జరిగిన హెూలీ సంబరాలకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. రేవంత్ రెడ్డి చిన్న కుమార్తె నైమిష గతేడాది పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. ఆ బిడ్డకు తల్లిదండ్రులు రేయాన్స్ అని నామకరణం చేయగా, రేవంత్ రెడ్డి తనకు ఇష్టమైన కాకతీయ రాజుల పరాక్రమాలకు ప్రతీకగా మనవడికి రుద్రదేవుడు అని పేరుపెట్టుకున్నారు.

## హెూలీ రోజు విషాదం.. వార్ధా నదిలో గల్లంతైన యువకులు మృతి



**కొమురంభీం జిల్లా:** హెూలీ పండుగ రోజు అసిఫాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నదిలో స్నానికి వెళ్లి గల్లంతయిన యువకుల కథ విషాదంగా ముగిసింది. కౌటాల మండలం తాటిపల్లి సమీపంలోని వార్ధా నదిలో ఈతకు వెళ్లిన నలుగురు యువకులు విగతజీవులుగా మారారు. మృతులను కౌటాల మండలం నదీమబాద్‌కు చెందిన కమలాకర్(22), సంతోష్(25), ప్రవీణ్(23), సాయి(22)గా గుర్తించారు. కౌటాల మండలం నదిమాబాద్ గ్రామానికి చెందిన నలుగురు యువకులు సోమవారం సంతోషంగా హెూలీ ఆడుకున్నారు. స్నేహితులపై రంగులు చల్లుకుంటూ.. సెల్ఫీలు దిగి హెూలీ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం స్నేహితులతో కలిసి స్నానం చేసేందుకు తాటిపల్లి వద్దనున్న వార్ధా నదికి వెళ్లారు. నీటిలో స్నానం చేస్తుండగా.. నలుగురు కొట్టుకుపోయారు. గమనించిన స్థానికులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రిస్క్యూ టీం అక్కడికి చేరుకొని గజ ఈతగాళ్లతో గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు చెపట్టిన ఫలితం లభించలేదు. నలుగురు నీటిలో మునిగి మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాలను కౌటాల దవాఖానకు తరలించారు. పండుగ నాడుఒకే సారి నలుగురు స్నేహితులు మృతి చెందడంతో బాధితుల కుంటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి..

## ప్రణీత్‌రావు ఫోన్ ట్యాపింగ్ కేసు.. రిమాండ్ రిపోర్ట్‌లో సంచలనాలు



-మొదటి పేజి తరువాయి

కాగా, ఈ కేసులో ప్రభాకర్‌రావును ఏ1గా పోలీసులు చేర్చారు. ఏ1 ప్రభాకర్‌రావు, ఏ2 ప్రణీత్‌రావు, ఏ3 రాధాకిషన్, ఏ4 భుజంగరావు, ఏ5 తిరుపతన్న, ఏ6 ప్రైవేట్ వ్యక్తి పేరును పోలీసులు చేర్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావే కీలక సూత్రధారిగా తేలింది. ప్రభాకర్‌రావు కనుసన్నల్లోనే ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే ట్యాపింగ్ డివైజ్‌లను ప్రణీత్‌రావు ధ్వంసం చేశాడు. ప్రణీత్‌రావు ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్‌లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చెడిపోయిన ట్యాపింగ్ డివైజ్‌ను పోలీసులు రిట్రీవ్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు.

**రిమాండ్ రిపోర్ట్‌లో ఏముంది?**

భుజంగరావు, తిరపతన్న ఇచ్చిన నెంబర్లను ప్రణీత్ ట్యాప్ చేశారు. ఎన్నికల సమయంలో వందలాది రాజకీయ నేతలు, వారి కుటుంబసభ్యుల ఫోన్లను ట్యాప్ చేశానని, రాజకీయ నేతలు కదలికలు, నిధుల సమీకరణపై దృష్టిపెట్టానని ప్రణీత్‌రావు వెల్లడించాడు. వ్యాపారవేత్తలతో పాటు సమాజంలో పేరు ఉన్న వారి ఫోన్లను కూడా టాప్ చేశాం. ట్యాపింగ్ సంబంధించిన మెయిన్ డివైజ్‌ని పూర్తిగా ధ్వంసం చేశాను. 17 కంప్యూటర్లలో ఉన్న హార్డ్ డిస్క్‌లు అన్నిటిని ధ్వంసం చేశాను. హార్డ్ డిస్కులు ప్రధాన డివైజ్‌ని కట్టర్‌తో ముక్కలు ముక్కలుగా కట్ చేశాం. ముక్కలుగా చేసిన హార్డ్ డిస్క్‌లు, డివైజ్‌లు తీసుకువెళ్లి మూసీ నదిలో పడవేశాం. రెండు లాకర్ రూములలో ఉన్న డాక్యుమెంట్లు అన్నిటిని తగలబెట్టామని ప్రణీత రావు వెల్లడించాడు. బీఆర్ఎస్ కీలక నేత ఇచ్చిన నెంబర్లను ట్యాప్‌చేశానని.. ప్రణీత్ ఇచ్చిన సమాచారాన్ని బీఆర్ఎస్ కీలక నేతకు చేరవేశామని భుజంగరావు చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు చాలా మంది రాజకీయ నేతల ఫోన్లను కుటుంబ సభ్యుల నెంబర్లను టాప్ చేశామని తెలిపారు. మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు ఇచ్చే నంబర్లను ప్రణీత్‌కి ఇచ్చానని తిరుపతన్న వెల్లడించారు. హైదరాబాద్ సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు డీసీపీ షేర్ చేశాడు. డీసీపీ చెప్పిన నంబర్లతో పాటు కొంతమంది కదలికలను ట్రాక్ చేశామని తిరుపతన్న తెలిపారు.

# సంపాదకీయం

## ఆప్‌కు కరువైన ప్రత్యామ్నాయాలు

ఆమ్‌ఆద్మీ పార్టీ చిక్కుల్లో పడింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కాంలో సీనియర్ నాయకులు ఒక్కొక్కరు జైలుకు వెళ్లడం.. మరో పక్క లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో పార్టీ నాయకత్వ లోపాన్ని ఎదుర్కొంటోంది. పార్టీకి చెందిన కీలక నాయకులు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్, ప్రస్తుతం ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌లు జైల్లో ఉన్నారు. మరి పార్టీని ముందుండి నడిపించేది ఎవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అయితే కేజ్రీవాల్ వారసురాలిగా ఢిల్లీ విద్యాశాఖ మంత్రి అతిషిని తీర్చిదిద్దారన్న టాక్ వినిపిస్తోంది. ఆయన లేని సమయం లో ఢిల్లీ ప్రభుత్వం బాధ్యతలు ఆమె చూసుకుంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఇక అసలు సవాలు విషయానికి వస్తే రాజకీయ నిర్ణయాలు ఎవరూ తీసుకుంటారు. పార్టీని ముందుండి నడిపించేది ఎవరూ అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆమ్‌ఆద్మీ పార్టీని ముందుండి నడిపించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ప్రస్తుతం పార్టీ సీనియర్ నాయకులు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్, ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్, కుమార్ విశ్వాస్ లాంటి వారు లేరు. దీంతో పార్టీలో కీలక నిర్ణయాలు ఎవరూ తీసుకోవాలో అర్థం కాని పరిస్థితి. ఆమ్‌ఆద్మీ పార్టీని 26 నవంబర్ 2012లో అధికారికంగా ప్రారంభించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి పార్టీలో కేజ్రీవాల్, మనీష్ సిసోడియాలు చాలా చురుకుగా పని చేస్తూ వచ్చారు. బహిరంగసభలో కేజ్రీవాల్ పార్టీ పేరున ప్రకటించారు. దీర్ఘకాలంగా కేజ్రీవాల్ వెంటే ఉన్న సిసోడియాను ఢిల్లీలో ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేజ్రీవాల్ డిప్యూటీ సీఎంగా నియమించారు. ప్రస్తుతం సంజయ్ సింగ్ రాజ్యసభ ఎంపిగా రెండో టర్మ్ కొనసాగుతున్నారు. రాజ్యసభలో సింగ్ ఆప్ పార్టీ తరపున తన గొంతును బలంగా వినిపిస్తున్నారు.అదే కాకుండా పార్టీ వ్యవస్థాపకుల్లో సింగ్ కూడా ఒకరు. ఇక సింగ్ ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్‌కు చెందినవారు. ఆయనకు వివిధ పార్టీలతో మంచి సంబంధాలు ఉన్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలతో ఆప్ సంబంధాలు మరింత బలపడేందుకు కృషి చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం రాత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేసింది. దీంతో సహజంగానే ఇక పార్టీకి ఎవరు నాయకత్వం వహిస్తారు అనే ప్రశ్న తెరపైకి వస్తుంది. ఇదే ఎక్సైజ్ పాలసీకి సంబంధించి మనీష్ సిసోడియా సుమారు ఏడాది కాలం నుంచి ఆయన జైల్లో ఉన్నారు. ఇదే కేసుకు సంబంధించి రాజ్యసభ ఎంపి సంజయ్ సింగ్‌ను ఇడి అక్టోబర్ 2023లో అరెస్టు చేసి జైలుకు పంపించింది. ఇక పార్టీలో ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్ కానీ ప్రస్తుతం ఆప్ పార్టీలో లేరు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని చెప్పి వారిని పార్టీ నుంచి బహిష్కరించారు. ప్రస్తుతం కుమార్ విశ్వాస్‌ను తీసుకుంటే కేజ్రీవాల్‌ను ఆయన తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రస్తుతం పార్టీలో సీనియర్లు లేనందు వల్ల కేజ్రీవాల్ గైర్హాజరీలో పార్టీని ముందుండి నడపించేదెవరు అనే ప్రశ్నతలెత్తుతోంది. ఇక సిసోడియా విషయానికి వస్తే ఆయన అరెస్టు అయిన రెండు రోజుల తర్వాత డిప్యూటీ సిఎం పదవికి రాజీనామా చేశారు. ఎందుకంటే సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. ఆప్‌పార్టీకి చెందిన మరో మంత్రి సత్యేంద్ర జైన్‌ను తీసుకుంటే ఆయనను వేరే కేసు మనీలాండరింగ్ కేసులో మే 2022లో అరెస్టు చేయడంతో ఆయన అదే రోజు రాజీనామా చేశారు. ఇక గోపాల్ రాయ్ విషయానికి వస్తే ఆయన ఆప్‌పార్టీ ఢిల్లీ చీఫ్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం పరిస్థితులు చూస్తే కేజ్రీవాల్ తన వారసురాలిగా అతిషీని తీర్చిదిద్దారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తే అతిషికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న టాక్‌వినిపిస్తోంది. గురువారం రాత్రి కేజ్రీవాల్ అరెస్టు తర్వాత అతిషి, భరద్వాజలు ఇడి అరెస్టుకు నిరసనగా పెద్ద ఎత్తు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఆప్ నాయకులు మాత్రం కేజ్రీవాల్ జైలు నుంచే ప్రభుత్వాన్ని నడుపుతారని చెబుతున్నారు. ఫైల్స్‌ను జైలుకే తీసుకువెళ్తామంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారా లేదా అనేది పక్కనపెడితే.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కీలక నిర్ణయాలు ఎవరూ తీసుకోవాలనేది అసలు ప్రశ్న. ఇప్పటి వరకు ఆప్ పార్టీలో వన్‌మెన్ షో నడిచింది. గత కొన్ని సంవత్సరాల నుంచి పార్టీలో అరవింద్ కేజ్రీవాల్ మాటే చెల్లుబాటు అయింది. పార్టీలో కీలక నిర్ణయాలు తీసుకోవడానికి తొమ్మిది మంది సభ్యులతో రాజకీయ వ్యవహారాల కమిటీ పిఎసి ఉంది. తొమ్మిది మందిలో సిసోడియా, సింగ్‌లు జైల్లో ఉన్నారు. ప్రస్తుతం కేజ్రీవాల్ ఇడి కస్టడీలో ఉన్నారు. మిగిలిన వారు అతిషి, రాఘవ్‌చద్దా, దుర్గేష్ పాఠక్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, రాఖీ బిర్లా, పంకజ్ గుప్తా, ఎన్‌డీ గుప్తాలు మాత్రం ప్రస్తుతం పిఎసిలో సభ్యులుగా ఉన్నారు. ఆప్ నేషనల్ సెక్రటరీ సందీప్ పాథక్ విషయానికి వస్తే ఆయన పార్టీని ఇతర రాష్ట్రాల్లో ఎలా విస్తరించాలో వ్యూహ రచన చేస్తుంటారు. మొత్తానికి చూస్తే ఆప్ పార్టీలో నాయకులు ఉన్నా వారికి ఇచ్చిన బాధ్యతలు నేరవేర్చడంలో బిజీబిజీగా ఉన్నారు. అయితే పార్టీని కేజ్రీవాల్ మాదిరిగా ముందుండి నడిపించే నాయకుడు లేకుండా పోయారు. అయితే పార్టీ నాయకులు మాత్రం ఇప్పటి నుంచే కలవరపడాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. అందరం సమిష్టిగా కలిసి పార్టీని నడుపుతామని చెబుతున్నారు. తమ నాయకుడు జైల్లో ఉన్నా ఆయన మాతోనే ఉంటారు. ఆయనే పార్టీని నడుపుతారు అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఢిల్లీ మంత్రి ఒకరు చెప్పారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీని ఎవరూ ముందుండి నడిపిస్తారో వేచి చూడాల్సిందే.

# సంగీత సామ్రాజ్య రారాజు

అసంఖ్యాక కీర్తనలకు ప్రాణం పోసి, కర్ణాటక సంగీతంలోని నియమా లను సోదాహరణంగా నిరూపించి, కర్ణాటక సంగీతానికి మూల స్తంభమై, త్రైమూర్త్య వాగ్గేయ కారులలో ఒకరై, నాదోపాసన ద్వారా, భగవంతుని తెలుసుకో వచ్చునని నిరూపించి, ఆరాధనీ యులు అయినారు... త్యాగయ్య, త్యాగ బ్రహ్మగా వినుతికెక్కిన వాగ్గేయ కారుడు కాకర్ల త్యాగరాజు. త్యాగయ్య కీర్తనలు, శ్రీరామునిపై ఆయనకుగల విశేష భక్తిని, వేదాల పై, ఉపనిషత్తులపై ఆయన కున్న జ్ఞానాన్ని తెలియ పరుస్తాయి. ఉపనయనం తరువాత తండ్రిగారి బోధలు, 18వ ఏట రామకృష్ణానంద పరబ్రహ్మం ఉపదేశం చేసిన రామ షడక్షరీ మంత్ర ప్రభావం, తల్లి అల వర్చిన భక్తి సంగీతాలు బాల్యంలోనే బీజాంకురాలై త్యాగ రాజస్వామి వారిలో మూర్తీభవించాయి. నేటి ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా కంభం మండలం కాకర్ల గ్రామంలో, 1767 లో మే 4న, తెలుగు వైదిక కుటుంబీకులైన కాకర్ల రామబ్రహ్మం, సీతమ్మ పుణ్య దంపతులకు త్యాగ రాజు మూడవ సంతానంగా జన్మించారు. అయన జన్మనామం కాకర్ల త్యాగ బ్రహ్మం. ములకనాడు తెలు గు బ్రాహ్మణులు. త్రిలింగ వైదీకులు. అయన పూర్వీకులు ప్రస్తుత ప్రకాశం జిల్లా కంభం మండలంలో కాకర్ల అను గ్రామం నుండి తమిళ దేశానికి వలస వెళ్లారు. తండ్రి తంజావూరు ప్రభువు శరభోజి వద్ద ఉండే వారు. తాత గిరిరాజ కవి. త్యాగ బ్రహ్మం విద్యకోసం, తిరువా రూర్ నుండి తిరువయ్యూరు వెళ్లారు. అక్కడ సంస్కృతం, వేద వేదాంగములు ఆమూలాగ్రంగా పఠించి , శొంఠి వెంకట రమణయ్య వద్ద, భక్తిశ్రద్ధలతో సంగీతంలో ప్రావీణ్యం సంపాదించు కున్నారు.

తండ్రి పిన్న వయసు నందే స్వర్గ ప్రాప్తి నొందగా, అన్నదమ్ముల మధ్య భాగ పరిష్కారంలో, తమ వంతు వచ్చిన, శ్రీరామ లక్ష్మణ కుల విగ్రహా లను పూజిస్తూ, ,"ఉంఛ" వృత్తి స్వీకరించి, ఇష్ట దైవమైన శ్రీ రాము నిపై కృతుల రచనలో అధికభాగం గడిపారు. త్యాగయ్య 96 కోట్ల శ్రీరామ నామ జపం ఆచరించి భగవద్దర్శనం, ఆశీర్వచనం పొందారని చెబుతారు. 18 ఏళ్ల వయసులో, పార్వతి అనే యువ తిని వివాహ మాడారు. పార్వతి చిరు ప్రాయ మరణంతో, ఆమె సోదరి కమలను పరిణయ మాడా రు. సీతా లక్ష్మి అనే కూతురు కలిగింది, ఆమె ద్వారా మనమడు కూడా కలిగాడు. కానీ, మనమడు చిన్నతనం లోనే మృతి చెందడం తో, ఆయనకు వారసులు లేకుండా పోయారు. శొంఠి వెంకట రమణ య్య శిష్యరికంలో 13వ ఏటనే "నమో నమో రాఘవా" అనే కీర్తనను "దేశిక తోడి రాగం"లో స్వరపరిచారు.



త్యాగరాజు మంచి వైణికులు కూడా. గురువుగారి గృహములో చేసిన కచేరీలో, త్యాగరాజ పంచరత్న కృతులలో ఐదవది అయిన, "ఎందరో మహానుభావులు" కీర్తన స్వరపరచి గానం చేశారు. త్యాగయ్య గొప్ప తనాన్ని గుర్తించిన గురువు, తంజావూరు రాజుకు చెప్పగా, ఆ రాజు ధన, కనక, వస్తు, వాహనాలతో సభకు ఆహ్వానించాడు. కానీ తనకు "నిధి కన్నా రాముని సన్నిధి సేవే సుఖమ"ని భావించి, త్యాగ య్య అన్నింటిని తిరస్కరించారు.

సంగీతంలో తన ప్రావీణ్యాన్ని ప్రదర్శించడం కన్నా, భగవదారాధనకు ఒక సాధనంగానే చూశారాయన. తంజావూరు రాజు కానుకల తిరస్కార ఫలితంగా, సోదరుడు జపేశుడు, త్యాగయ్యచే నిత్య పూజలందుకునే, శ్రీరామ పట్టాభిషేకం విగ్రహాలను, కావేరీ నదిలో విసిరి వేయగా, శ్రీరామ వియోగాన్ని భరించలేక... దక్షిణ దేశ యాత్రలు చేసి, ఎన్నో ఆలయా లు, తీర్థ క్షేత్రాలను దర్శించారు. ఈ క్రమంలో అత్యద్భుత కీర్తనలను రచించారు. "రామేతి మధురం వాచం" అన్నట్లు 96 కోట్ల సార్లు రామ నామాన్ని జపించి, స్వీయానుభవ భావనలే కృతి రూపంలో మలచి గాంధర్వ గాన మధురానుభూతిగా లోకానికి అందించారు. భూలోక నారదుడైన త్యాగరాజ స్వామికి, దేవ ఋషి అయిన "నారదుడే" స్వయంగా సంగీతంలోని రహస్యాలను చెప్పి, "స్వరార్ణవము" ఇచ్చినట్లు, ఆ సందర్భంలోనే "సాధించెనే మనసా" అనే పంచ రత్న మాలిక లోని మూడవ కృతి చేసినట్లు ప్రాచుర్యంలో ఉన్నది. నారద అనుగ్రహ ఫలితంగానే అనేక విషయాలు గ్రహించి, 24వేల రచనలు, 800కీర్తనలు గావించాడు. మంత్రోపదేశం తో "స్వర్ణార్ణవం, నారదీయం" అనే రెండు సంగీత రహ స్యార్థ శాస్త్ర గ్రంథ రచనలు గావించారు. త్యాగయ్య కృతులను ప్రాపంచికం, తాత్వికం, కీర్తనం, నిత్యానుష్టానం, అని నాలుగు విధాలుగా గుర్తించారు. చాలావరకు తెలుగులో రచనలు చేసినా, అవి తెలుగు నాట కన్నా, తమిళ నాట ఎక్కువ ప్రాచుర్యం పొందాయి. జగదానంద కారకా అనే కీర్తన శ్రీరాముని 109 నామాలను ఉటంకిస్తుంది.

"జగదానంద కారకా (నాట), దుడుకు గల (గౌళ), సాధించినే (అరభి), ఎందరో మహాను భావులు (శ్రీ), కన కన రుచిరా (వరాళీ,)", అనేవి పంచ రత్న మాలికగా, "త్యాగరాజ ఆరాధనోత్సవాలలో" ప్రారంభం కీర్తనలుగా గానం చేయ బడతాయి. త్యాగరాజ స్వామి పరమపదించిన దినమైన, పుష్య కృష్ణ పక్ష పంచమి నాడు, శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రధానంగా తమిళనాడు లోని తంజావూరు జిల్లా తిరువయ్యూరు లోని, త్యాగయ్య సమాధి ప్రాంగణా న, ఉత్సవాలు ఏటా జరుగుతాయి. త్యాగయ్య 1847 జనవరి 6న తన 79వ ఏట మరణించగా, ఆయన మరణానికి ముందు సన్యాసిగా మారగా, ఆయన భౌతిక కాయాన్ని కావేరీ తీరాన ఖననం చేసి, అక్కడ స్మారక చిహ్నాల నిర్మాణం గావించా రు. ఆయన శిష్యగణం అక్కడే సంస్మరణ కార్యక్రమాలు జరుపగా, 1903 తర్వాత పట్టించుకునే స్థితిలో, ప్రముఖ సంగీత విద్వాంసులైన, ఉమయాల్పురం కృష్ణ భాగవతార్, సుందర భాగవతార్లు తమ గురువు సమాధి దయనీయ స్థితికి చలించి, పునరు ద్ధరణ గావించారు. 1905లో త్యాగయ్య వర్ధంతి దినాన తిరువయ్యూరులో, అన్నదానం, సంప్రదాయ పూజలు ఘనంగా నిర్వహించారు. నాటినుండి దేశంలో పలుచోట్ల ఆరాధ నోత్సవాలు నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ క్రమంలోనే సకల కళా నిలయమైన ధర్మపురి క్షేత్రంలో దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏటా త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. దేవస్థాన ఆస్థాన సంగీత విద్వాంసులు రాష్ట్ర ప్రభుత్వ సన్మానితులు సంగీత రత్న, కొరిడే నరహరి శర్మ ఆధ్వర్యంలో, మార్చి 25న ప్రారంభించ బడి, 27వరకు రాష్ట్రంలోని లబ్ధ ప్రతిష్టులు అయిన కళాకారులచే వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త

భారత దేశం గర్వించదగిన శాస్త్రవేత్తలలో గోవారికర్ ప్రముఖులు. ఆయన అంతరిక్ష రంగంలో మరిచి పోలేని విశేష పరిశోధనలు చేసారు. భారత దేశంలో సైన్స్, టెక్నాలజీ శాఖ కార్యదర్శిగా 1991-1993 మధ్యకాలంలో అప్పటి భారత ప్రధాని దివంగత పి.వి.నరసింహారావుకు శాస్త్రీయ సలహాదారుగా వ్యవహరించారు. భారత మాన్సూన్ నమూనా పితామహుడిగా పేరు గాంచిన ఆయన తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో వాతావరణ మార్పులను సూచించే వ్యవస్థను రూపొందించిన తొలి శాస్త్రవేత్త. ఆయన ఇస్రో కు ఛీఫ్ గా తన సేవలందించారు. వాతావరణం, జనాభా రంగాలలో కూడా తన సేవలనందించారు. 'పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డుల గ్రహీత. వసంత్ రాంచోండ్ గోవారికర్ (1933 మార్చి 25 – 2015 జనవరి 2) పూణేలో లో ఒక బ్రాహ్మణ కుటుంబంలో మార్చి 25, 1933 న జన్మించారు. తరువాత ఆయన మహారాష్ట్ర లోని కోల్హాపూర్ జిల్లాలో ప్రారంభ విద్య, గ్రాడ్యుయేషన్ చేసారు. 1950ల ప్రారంభంలో పరిశోధనల నిమిత్తం ఇంగ్లాండు వెళ్లారు. ఆయన ఎం.ఎస్.సి, కెమికల్ ఇంజనీరింగ్ లో పి.హెచ్.డి లను డా.ఎఫ్.హెచ్.గార్నర్ అధ్వర్యంలో చేసారు. ఆయన పరిశోధనల ఫలితం "గార్నర్-గోవారికర్ సిద్ధాంతం". ఈ సిద్ధాంతం ఘన పదార్థాల నుండి ప్రవాహులకు ఉష్ణము, ద్రవ్యరాశిల బదిలీ గూర్చి విశ్లేషణ చేయబడిన గ్రంథము. 1959 నుండి 1967 వరకు ఇంగ్లాండ్‌లో ఉన్న సమయంలో, ఆయన మొదట హార్వెల్‌లోని (బ్రిటిష్) అటామిక్ ఎనర్జీ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో, తరువాత సమ్మర్ ఫీల్డ్‌లో పనిచేశారు. ఈ సంస్థ రాకెట్ మోటారుల ఉత్పత్తిలో పేరెన్నిక గన్నది. ఆయన ఆక్స్ఫర్డ్ తో పాటు కేంబ్రిడ్జ్ ఎగ్జామినేషన్ బోర్డ్ యొక్క ఎగ్జామినర్స్ బయటి ప్యానెల్ సభ్యుడిగా మరియు పెర్గామోన్ యొక్క బాహ్య సంపాదకీయ సిబ్బందిగా కూడా పని చేశారు. అక్కడ అనేక



శాస్త్రీయ పుస్తకాలను సవరించడంలో సహాయం చేశారు.

డాక్టర్ విక్రమ్ సారాభాయ్ సారథ్యంలో, డాక్టర్ గోవారికర్ 1967 లో తిరువనంత పురంలోని తుంబాలోని అంతరిక్ష కేంద్రంలో ప్రొపెల్లెంట్ ఇంజనీర్‌గా చేరారు. తరువాత ఈ కేంద్రం ఇతర అంతరిక్ష పరిశోధన సంస్థలతో కలిసి 1972 లో విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (వి.ఎస్.ఎస్.సి) గొడుగు కిందకు వచ్చింది. డాక్టర్ గోవారికర్ 1973 లో కెమికల్స్ అండ్ మెటీరియల్స్ గ్రూప్ డైరెక్టర్ అయ్యారు, చివరకు 1979 లో సెంటర్ డైరెక్టర్ అయ్యారు. 1985 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1994 – 2000 మధ్య మరాఠీ విజ్ఞాన్ పరిషత్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. భారత దేశంలో మొట్ట మొదటి ప్రయోగ వాహనం ఎస్ఎల్వి 3, వి.ఎస్.ఎస్.సి డైరెక్టర్ గా ఉన్న కాలంలో విజయ వంతమైన విజయాన్ని సాధించింది. భారత దేశం యొక్క ప్రయోగ వాహనాల కోసం క్లిష్టమైన ఘన ఇంధన సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా స్వదేశీగా... అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చడంలో డాక్టర్ గోవారికర్ వృత్తి పరమైన నాయకత్వాన్ని అందించారు. ఇస్రో సంబంధిత 'సాలిడ్ ప్రొపెల్లెంట్ స్పేస్ బూస్టర్ ప్లాంట్' అయన నాయకత్వంలో 5,500 ఎకరాలకు పైగా భూమిని ఏర్పాటు చేశారు.

ఆయన అంతరిక్ష పరిశోధన, వాతావరణ అంచనా, ఇతర అంశాల పై పరిశోధనలు చేశారు. గోవారికర్ యూకే అటామిక్ ఎనర్జీ అథారిటీలో కూడా పనిచేశారు. ఆయన శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆయన 1995 నుండి 1998 మధ్య పూణే విశ్వ విద్యాలయ ఉపకులపతిగా పనిచేశారు.ఆయన దేశంలోని మొట్టమొదటి రుతుపవనాల సూచన నమూనా వెనుక ఉన్న వ్యక్తి అయినందున 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ మాన్‌సూన్ మోడల్' గా ప్రసిద్ది చెందారు. 1988 నుండి, ప్రభుత్వ వాతావరణ శాస్త్రవేత్తలు ఈ నమూనాను గోవారికర్ పేరు పెట్టారు. చాలా ఖచ్చితమైన రుతుపవనాల అంచనాలను ముందుగానే ఉపయోగిస్తున్నారు. పౌర సరఫరా, పంట పద్ధతులు, చమురు విత్తనాల దిగుమతి రంగాలలో తగిన సర్దుబాట్లు చేయడానికి ప్రణాళిక దారులకు ఈ నమూనా చాలా సహాయకారిగా నిరూపించ బడింది. దేశ ఉపగ్రహ పరిశోధన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రఖ్యాత శాస్త్రవేత్తల బృందంలో ఎపిజె కలాం, ఇ.వి. చిట్నిస్, ప్రమోద్ కాలే, యు.ఆర్. రావు వంటి వారి బృందంలో గోవారికర్ ఉన్నారు.ఆయనకు భారత దేశంలో ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ 1984 లో, పద్మభూషణ్ 2008 లో వచ్చాయి. ఆయన జనవరి 2 2015 శుక్రవారం నాడు పుణేలోని దీనానాథ్ మంగేష్కర్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు.

# మూర్ఛరోగాన్ని నివారించలేమా?

ప్రపంచవ్యాప్తంగా 26 మార్చి రోజున 'వరల్డ్ పర్పుల్ డే లేదా ప్రపంచ మూర్ఛరోగ అవగాహన దినం లేదా వరల్డ్ ఎపిలెప్సీ అవేర్‌నెస్ డే'ను పాటించుట ఆనవాయితీగా మారింది. ఎపిలెప్సీ లేదా మూర్ఛ రోగం లేదా కాకిసోమాల వ్యాధి పట్ల సామాన్య ప్రజలకు అవగాహన కల్పించే వేదికగా 26 మార్చి 'వరల్డ్ పర్పుల్ (ఊదా రంగు) డే' నిర్వహించడం జరుగుతుంది. ఈ రోజున పౌర సమాజ, ప్రభుత్వ సంఘాలు/సంస్థలు ఊదా రంగు వస్త్రాలు లేదా బాడ్జీలు ధరించి తమ సంఘీభావాన్ని మూర్ఛ రోగ బాధితులకు తెలియజేస్తారు. ప్రపంచవ్యాప్తంగా 65 మిలియన్ల ఎపిలెప్సీ రోగులు ఉన్నారని, వీరిలో 80 శాతం అభివృద్ధి చెందుతున్న, మధ్య ఆదాయ దేశాల్లోనే ఉన్నారని తేలింది. ప్రతి 26 అమెరికన్లలో ఒకరికి తన జీవితకాలంలో ఎపిలెప్సీ వచ్చే అవకాశం ఉందని తేలింది. ఎపిలెప్సీ రుగ్మతగల స్త్రీ పురుషులు పూర్తి జీవితాన్ని అనుభవించే అవకాశాలే ఎక్కువ. కొన్ని కేసుల్లో అకాలమరణాలు కూడా చోటు చేసుకోవచ్చు. ప్రపంచ మూర్ఛ రోగ అవగాహన దినం – 2024 నినాదంగా "మూర్ఛరోగ ప్రయాణంలో మైలురాళ్లు (మైల్‌స్టోన్స్ ఆన్ మై ఎపిలెప్సీ జర్నీ)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. మూర్ఛ రోగ లక్షణాలుగా అసాధారణ ప్రవర్తన, స్పృహ కోల్పోవడం, తాత్కాలిక గందరగోళం, నిశ్చేష్టంగా చూడడం, కాళ్ళు చేతులు నియంత్రణ కోల్పోయి కదలడం, భయపడడం, ఉద్రేక పడడం లాంటివి కలిగి ఉంటారు. అధిక జ్వరం, తలకు గాయాలు, రక్తంలో షుగర్ లెవల్స్ పడిపోవడం, ఆల్కహాల్ అలవాటును ఒకే సారి మానడం లాంటి సందర్భాలలో మూర్ఛలు బయట పడతాయి. సరైన చికిత్స అందుబాటులో లేని ఎపిలెప్సీ రుగ్మత చిన్న పిల్లలు, వృద్ధులలో అధికంగా కనిపిస్తుంది. మహిళల కన్న పురుషుల్లో దీని ప్రభావం ఎక్కువ. కేంద్ర నాడీమండలంతో పాటు మెదడు సంబంధ రుగ్మతల్లో మూర్ఛ రోగం 4వ ముఖ్య వ్యాధిగా గుర్తించబడి అనాదిగా మిలియన్ల ప్రజలను పట్టి పీడిస్తున్నది. భారత్‌లో 10 మిలియన్ల మూర్ఛరోగులు ఉన్నారని అంచనా (జనాభాలో దాదాపు ఒక శాతం). మన దేశంలో పేదరికం, సాంప్రదాయ నమ్మకాలు, మూఢవిశ్వాసాలు, ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో లేకపోవడం, సుశిక్షితులైన ఆరోగ్య సిబ్బంది కొరత, ఆంటీ-ఎపిలెప్సీ ఔషధాల పట్ల అవగాహన లోపించడం లాంటి కారణాలతో మూర్ఛ రోగుల సంఖ్య పెరుగుతోంది. ఎపిలెప్సీ అనబడే మెదడుకు సంబంధించిన రుగ్మత(మెదడుకు గాయం, బ్రేయిన్ ట్యూమర్స్, మెదడుకు సూక్ష్మ జీవులు సోకడం)గా భావిస్తారు. ఎపిలెప్సీ వ్యాధికి చికిత్సలుగా శస్త్రచికిత్స, మరిజ్వానా/కన్నాబిస్ ఆధారిత ఔషధాలను వినియోగించడం ద్వారా మంచి ఫలితాలను పొందడం జరుగుతోంది. కొన్ని సందర్భాలలో ఎపిలెప్సీకి చికిత్సలు అందుబాటులో లేవని కూడా గమనించాలి. మరిజ్వానా/కన్నాబిస్ మాదకద్రవ్య ఔషధాలను పిల్లలకు, పెద్దలకు వాడడం కూడా పలు విమర్శలకు దారి తీస్తున్నది.

# స్థానిక వార్తలు

## ఘనంగా హెూలీ సంబరాలు



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలోని కనకాపూర్ గ్రామంలో సోమవారం హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఉదయం నుంచే చిన్నారులు, యువతీ యువకులు, పెద్దలు రంగుల పొట్లాలతో వీధుల్లో సంచరిస్తూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ రంగునీళ్లు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గంతులు వేశారు. పల్లెల్లోని ఏ వీధిలో చూసినా హెూలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నా పెద్దా కలిసి ఆడిపాడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు. ఆనందోత్సాహాల మధ్య హెూలీ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఈర్ల గణేష్,పి సాయన్న, భీమన్న,బైరి సుధాకర్, క్యామ ఆకాష్, బందెల సాయి,కడయి శ్రీకాంత్, లింగన్న,దాసరి రవి,నిరడి చిన్న గంగన్న,హన్మోల లింగన్న, సిరిపురం భీమన్న, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ పండుగ వేడుకలు



**వాస్తవ నేస్తం,భీంపూర్:** మండల కేంద్రంతో పాటు నిపానీ, పిప్పల్ కోటి, ఆర్లి(టీ), కరంజి(టీ) తదితర గ్రామాలలో సోమవారం హెూలీ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు రంగులు పూసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బాజా భజంత్రీలతో గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ యువకులు, యువతులు నృత్యాలు చేస్తూ హెూలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల హెూలీ కేరింతలు





**వాస్తవ నేస్తం,బజార్ హత్నూర్:** మండలలోని వర్తమన్నూర్ గ్రామంలో సోమవారం ఉదయం నుండి హెూలీ సంబరాలు మొదలయ్యాయి. ఆదివారం రాత్రి కామ దహనం నిర్వహించారు. చిన్నారులు పెద్దలు అని తేడా లేకుండా హెూలీ సంబరాలలో మునిగితేలారు. ఒకరిని ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కాంగ్రెస్ ఖతర్నాక్ ఆపరేషన్

**హైదరాబాద్ :** గ్రేటర్ ను చేజిక్కించుకునేందుకు గ్రేట్ ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టింది కాంగ్రెస్. జీహెచ్ఎంసీ పరిధిలో ఎమ్మెల్యేలను గెలవలేకపోయినా పార్లమెంటు పోరులో సత్తా చాటేందుకు పక్కా స్కెచ్ వేసింది. ఇప్పటికే గులాబీ పార్టీలోని కీలక నేతలకు గాలం వేస్తూ పావులు కదుపుతున్న కాంగ్రెస్ నేతలు.. ఈసారి జీహెచ్ఎంసీ మేయర్ తో టచ్ లోకి వెళ్లారు.ఆపరేషన్ ఆకర్ష్‌ను స్పీడప్ చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో మెజార్టీ సీట్లు సాధించిన హస్తం పార్టీ.. హైదరాబాద్ లో మాత్రం ప్రభావం చూపలేకపోయింది. ఎలాగైనా ఈ పార్లమెంట్ ఫైట్‌లో పట్టు సాధించి గ్రేటర్ పై జెండా ఎగురవేయాలని అనుకుంటోంది. ఇందులో భాగంగానే గ్రేటర్ పరిధిలో చేరికలపై ఎక్కువ ఫోకస్ పెట్టారు హస్తం పార్టీ లీడర్లు. గ్రేటర్ పరిధిలో ఆపరేషన్ ఆకర్ష్‌తో రెండు లాభాలను ఎక్స్ పెక్ట్ చేస్తోంది కాంగ్రెస్. గ్రేటర్ పరిధిలోని లోక్‌సభ సీట్లను గెలవడంతో పాటు.. రాబోయే రోజుల్లో బల్దియా పీఠాన్ని దక్కించుకోవాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఇప్పటికే గ్రేటర్ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసయుద్దీన్‌ను చేర్చుకుంది కాంగ్రెస్. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా హస్తం గూటికి చేరి.. సికింద్రాబాద్ పార్లమెంట్ బరిలో నిలుస్తున్నారు. ఇక ఇప్పుడు గ్రేటర్ మేయర్‌తో సంప్రదింపులు జరుపుతోంది. గద్వాల విజయలక్ష్మి చేరిక కూడా దాదాపుగా కన్ఫామ్ అయినట్లు తెలుస్తోంది. ఆమె త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతారని టాక్ వినిపిస్తోంది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల పరంగా బీఆర్ఎస్ బలంగా ఉందని చెప్పాలి. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 39 స్థానాలు గెలిస్తే.. అందులో 16 స్థానాలు గ్రేటర్ హైదరాబాద్‌లోనివే ఉన్నాయి. ఇక గ్రేటర్ లో బీఆర్ఎస్‌కు 56 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఎంఐఎంకు 44 కార్పొరేటర్లు ఉంటే అందులో ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. బీజేపీకి 48, కాంగ్రెస్‌కు ముగ్గురు కార్పొరేటర్లు ఉన్నారు. బీఆర్ఎస్‌కు ఉన్న 55మంది కార్పొరేటర్లలో 13మంది ఇప్పటికే హస్తం గూటికి చేరారు.

# తిమ్మాపూర్ లో ధమ్మపద ఫెస్టివల్



**వాస్తవ నేస్తం,ఏర్గట్ల(మోర్తాడ్):** బౌద్ధ సంప్రదాయంలో ఫాల్గుణ పౌర్ణమికి చాలా ప్రాముఖ్యత ఉంది. భారత దేశంలో బౌద్ధాన్ని తిరిగి పునరుజ్జీవం చేసిన ఆచార్యుల్లో ఒకరైన బుద్ధరకి?త భంతేజీ, వీరు మణిపూర్ రాష్ట్రానికి చెందిన గోప్ప ఇంజినీర్. వీరు 1928లో బౌద్ధంలోని ధమ్మపదం పట్ల ఆకర్షితులై బౌద్ధాన్ని స్వీకరించి, దేశంలోనే కాకుండా పలు విదేశాల్లో ధమ్మం ప్రచారమే కాకుండా, పాళీ భాషను దక్షిణాది రాష్ట్రాలోని భాషల్లోకి అనువాదానికి పూనుకున్న గొప్ప తత్వవేత్త. తెలుగులోకి కూడా అనువాదం చేసిన తొలి మహనీయులు అంటూ మోక్షానంద సంస్థ భంతే రకి?త కొనియాడారు. సోమవారం ఉదయం మోర్తాడ్ మండలములోని తిమ్మాపూర్ గ్రామ శివారులోగల మోక్షానంద బుద్ధ విహార్లో ఫాల్గుణ పౌర్ణమిని నిమిత్తంగా పూజనీయ ఆచార్య బుద్ధరకి?త భంతేజీ 102వ జయంతి సాక్షిగా "ధమ్మపద ఫెస్టివల్" ఘనంగా జరుపుకొన్నారు. మొక్షానంద విహార్ సంస్థపాకులు ప్రఖ్యాత పాళీ భాష పండితులు భంతే ధమ్మరకి?త , బుద్ధరకి?త భంతేజీ పై జీవిత విశేషాలను విచ్చేసిన ఉపాసకులకు సవిస్తరంగా వివరించారు. ఇట్టి ఫెస్టివల్ కు విశేష ఆథితులుగా హైదారాబాద్ నుంచి మహాభోధి బుద్ధ విహార్ కి చెందిన ప్రముఖులు ఉపాసకులు చెన్నూరి ఆంజనేయ రెడ్డి (మాజీ ఐఏఎస్), ముంబై నుంచి మూల్ నివాసి మాలజీ, స్థానిక అంబేడ్కరైట్లు తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం





వాస్తవ నేస్తం,ఆదిలాబాద్: సోమవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐపిఎస్ జిల్లా పోలీసులతో కలిసి హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పరేడ్ మైదానం నుండి సాయుధ పోలీసులు బ్యాండ్ మేళాలతో ఎస్పి క్యాంప్ కార్యాలయానికి చేరుకొని వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఎస్పీ తో కలిసి ఆనందోత్సవాల నృత్యాలు చేస్తూ, పోడి రంగులు చల్లుతూ సందడి చేశారు.
అనంతరం జిల్లా పోలీసులకు వారి కుటుంబ సభ్యులకు, జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు అందించారు. ఇతరులకు ఇబ్బంది కలగ కుండా ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలని సూచించండి. తదుపరి పట్టణంలోని పలు ప్రాంతాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి స్వయంగా వచ్చి వారికి వారి కుటుంబానికి హెూలీ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సంబరాల్లో అదనపు ఎస్పీ బి సురేంద్రరావు, డీఎస్పీ పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కే సత్యనారాయణ, ప్ర కుమార్, ఎస్బిఐ రమాకాంత్, ఆర్ ఐ లు టి మురళి, చంద్రశేఖర్, సీసీ దుర్గం శ్రీనివాస్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సరస్వతీ శిశు మందిర్ పాఠశాల వార్షికోత్సవం







**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** మండల కేంద్రంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో 43వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు యోగా,యోగ్ చాప్,చెక్క భజన, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కార్యక్రమాలు నిర్వహించి అందర్నీ అలరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. శిశుమందిరాలలో సంస్కృతి, సాంప్రదాయాలు, విలువలు ఆలవడుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందువాహిని మహిళా రక్షణ విభాగం రాష్ట్ర ప్రముఖ ఆర్యన్ మహరాజ్, రాష్ట్ర అధ్యాపక సంఘం కార్యదర్శి బలరాం జాదవ్, విద్యాపీఠం జిల్లా అధ్యక్షులు భజరంగ్ లాల్ అగర్వాల్ , జిల్లా కార్యదర్శి చేదల రాజేష్, విభాగ్ కార్యదర్శి కట్టా నాగాచారి గారు, శిక్షణ ప్రముఖ వేణుమాధవ్ తదితరులు హాజరయ్యారు.

# పార్శిళ్ల పేరుతో తస్మాత్ జాగ్రత్త

హైదరాబాద్ : డ్రగ్ పార్శిళ్ల పేరుతో నకిలీ పోలీసుల ఫోన్ కాల్స్ వస్తున్నాయా.. ఉగ్రవాదులతో సంబంధాలున్నాయంటూ ఏమైనా కాల్స్ వచ్చాయా అయితే అప్రమత్తంగా ఉండాలి. స్లీపర్ సెల్స్ నుంచి ప్రాణహాని అంటూ బెదిరింపులు, ఐఐటీ పీహెచ్‌డీ స్కాలర్‌కు ఏకంగా రూ.30 లక్షల కుచ్చుటోపీ పెట్టాని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మాజీ ఐపీఎస్, టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.'హాలో.. మేం క్రైం బ్రాంచీ నుంచి మాట్లాడుతున్నాం. మీ పేరుతో లో ఒక పార్శిల్ బుక్ అయింది. అందులో నకిలీ పాస్‌పోర్టులు, డ్రగ్స్ ఉన్నాయి. అంతేకాదు, మీకు ఉగ్రవాద మాస్టర్ మైండ్ అయిన మహ్మద్‌తో పలు బ్యాంకుల్లో జాయింట్ అకౌంట్స్ ఉన్నాయి. మీరు తీవ్రమైన కేసులో ఇరుక్కున్నారు." అంటూ నకిలీ పోలీసుల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలకు ఫోన్ కాల్స్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. పార్శిళ్లలో డ్రగ్స్, తీవ్రవాదులతో బ్యాంక్ లావాదేవీలు చేశారంటూ భయభ్రాంతులకు గురిచేస్తూ కోట్లలో కుచ్చుటోపీ పెడుతున్నారు. ఏమాత్రం అనుమానం రాకుండా నిజమైన పోలీసుల్లాగానే తమ ఐడీ కార్డులను, ఎఫ్ఐఆర్ కాపీలను పంపించి భారీ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మాజీ ఐపీఎస్ సజ్జనార్ వెల్లడిస్తూ.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి కాల్స్ వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. తాజాగా ఐఐటీ హైదరాబాద్ పీహెచ్‌డీ స్కాలర్‌కి ఫోన్ కాల్ చేసి అక్షరాల రూ.31 లక్షలు నిలువు దోపిడీ చేశారు. తను ఉగ్రవాదులతో కలిసి జాయింట్ అకౌంట్ తీశారని, అందులో అనుమానస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని చెప్పారు. తన లాప్ టాప్‌ను, ఫోన్‌ను ఉగ్రవాదులు హ్యాక్ చేశారని భయపెట్టారు. ఉగ్రవాద స్లీపర్ సెల్స్ తో తన కుటుంబానికి ప్రాణహానీ ఉందని, హౌజ్ అరెస్ట్ చేస్తున్నామంటూ చెప్పి 6 రోజుల పాటు ఇంట్లోంచి బయటకు రాకుండా చేశారు. ఈ కేసులతో తనకేం సంబంధం లేదని చెప్పిన వినకుండా భయభ్రాంతులకు గురిచే శారు. జాయింట్ అకౌంట్‌లో అనుమానస్పద లావాదేవీలు న్నాయని, వాటిని పరిశీలించాలని మాయమాటలు చెప్పారు. తన కుటుంబ సభ్యులు పొదుపు చేసుకున్న రూ.31 లక్షలను తమ బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ చేయించుకున్నారు. లావాదేవీలు సక్రమంగా ఉంటే ఆ నగదును తిరిగి ఇచ్చేస్తామని నమ్మించారు. తర్వాత వారు స్పందించలేదు. చివరికి మోసపోయానని గుర్తించిన ఆ ఐఐటీ పీహెచ్‌డీ స్కాలర్.. సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తనను వ్యక్తిగతంగా కలిసి మోసపోయానని వాపోయారు. ఇలాంటి నేరాలపై అప్రమత్తంగా ఉండాల్సిన ఉన్నత విద్యావంతులే. మోసాలకు గురవుతున్నారని సజ్జనార్ తెలిపారు. అజ్ఞాత వ్యక్తుల నుంచి డ్రగ్స్ పార్శిళ్ల పేరుతో ఫోన్ కాల్స్ కానీ, ఐవీఆర్ కాల్స్ వస్తే వాటికి అసలే స్పందించవద్దు అని సూచించారు. ముఖ్యంగా అలాంటి వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు అని జాగ్రత్తలు చెప్పారు. డ్రగ్స్ కేసు అని, ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దు అన్నారు. మీరు ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని... లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సజ్జనార్ సూచించారుల

# దగ్గు, కఫం చిటికెలో తగ్గే టిప్స్?



దగ్గుతో బాధపడే వారు నీటిలో తులసి ఆకులు వేసి మరిగించాలి. తరువాత ఈ నీటిని వడకట్టి అందులో తేనె వేసి కలిపి తీసుకోవాలి. దగ్గు, కఫాన్ని తగ్గించడంలో తులసి ఆకుల టీ చక్కగా పని చేస్తుంది.వెల్లుల్లి రెమ్మలను నోటిలో వేసుకుని నమలడం అలాగే వెల్లుల్లిని నీటిలో వేసి మరిగించి ఆ నీటిని తీసుకోవడం వల్ల దగ్గు సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది.వెల్లుల్లిలో ఉండే యాంటీ మైక్రోబయాల్ లక్షణాలు ఇన్ఫెక్షన్ ను తగ్గించడంలో మనకు సహాయపడతాయి. అలాగే రాత్రి నిద్రపోయే ముందు తల కింద ఎత్తైన తలగడను ఉంచి నిద్రపోవాలి. లేదా తలవైపు మంచం ఎత్తుగా ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయడం వల్ల రాత్రిపూట దగ్గు రాకుండా ఉంటుంది. అలాగే దగ్గు, ఛాతిలో అసౌకర్యం, కఫం వంటి సమస్యలతో బాధపడే వారు వేడిపాలల్లో పసుపు కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల పసుపులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి.దగ్గు, కఫం వంటి సమస్యలతో బాధపడే వారు అల్లం టీని తీసుకోవడం మంచిది. నీటిలో అల్లం ముక్కలు వేసి మరిగించి తీసుకోవాలి. అల్లంలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు దగ్గు, ఛాతిలో, గొంతులో అసౌకర్యం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. దగ్గు, కఫం వంటి సమస్యలతో బాధపడే వారు వేడి నీటిలో యూకలిప్టస్ నూనెను వేసి ఆవిరి పీల్చాలి. ఇలా చేయడం వల్ల దగ్గు, కఫం వంటి సమస్యల నుండి తక్షణ ఉపశమనం కలుగుతుంది. దగ్గు, గొంతుమంట వంటి వాటితో బాధపడే వారు గోరువెచ్చని నీటిలో ఉప్పు వేసి కలపాలి. ఈ నీటిని గొంతులో పోసుకుని పుక్కిలించాలి. రోజుకు 4 నుండి 5 సార్లు ఇలా చేయడం వల్ల గొంతు మంట, నొప్పి వంటి సమస్యలు తగ్గుతాయి.దగ్గుతో బాధపడే వారు గోరువెచ్చని నీటిలో తేనె, నిమ్మరసాన్ని సమానంగా వేసి కలిపి తీసుకోవాలి.ఇలా తీసుకోవడం వల్ల ఛాతిలో పేరుకుపోయిన శ్లేష్మం తొలగిపోతుంది.ఇటువంటి సమస్యలకు చాలా మంది మందులు వాడుతూ ఉంటారు. మందులకు బదులుగా ఇంటి చిట్కాలను వాడడం వల్ల ఈ సమస్యల నుండి చక్కటి పరిష్కారం లభిస్తుంది. అలాగే ఈ చిట్కాలను వాడడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

# ఈ టీలు తాగితే జలుబు మాయం?

జలుబుతో బాధపడేటప్పుడు శరీరం కూడా వేడిగా అయ్యి జ్వరం వచ్చినట్టుగా ఉంటుంది. అలాంటి సమయంలో యారో టీని తాగడం వల్ల చాలా మంచి ఫలితం ఉంటుంది. ముక్కుదిబ్బడ, దగ్గు, జ్వరం వంటి వాటిని తగ్గించడంలో ఈ టీ అద్భుతంగా పని చేస్తుంది. జలుబుతో బాధపడే వారు లవంగాలతో టీని తయారు చేసి తీసుకోవడం వల్ల మంచి ఉపశమనం లభిస్తుంది. వీటిలో ఉండే యాంటీ మైక్రోబయాల్ లక్షణాలు ఇన్ఫెక్షన్ ను తగ్గించడంలో, జలుబు వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే జలుబు చేసినప్పుడు గ్రీన్ టీని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్ తగ్గించడంలో సహాయపడతాయి.పిప్పర్ మెంట్ టీని తాగడం వల్ల కూడా చక్కటి ప్రయోజనం ఉంటుంది. ఈ టీని తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ముక్కు దిబ్బడ తగ్గుతుంది. ఈ టీని తాగడం వల్ల శరీరానికి కొత్త శక్తి వచ్చిన అనుభూతి కలుగుతుంది. నిమ్మకాయ మరియు అల్లం టీని తయారు చేసుకుని తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. నిమ్మకాయలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు మరియు అల్లంలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు జలుబును తగ్గించడంలో సహాయపడతాయి. జలుబుతో బాధపడేటప్పుడు యాంటీ వైరల్ లక్షణాలు కలిగిన లైకోరైస్ టీని తీసుకోవడం వల్ల చక్కటి ఉపశమనం కలుగుతుంది. దగ్గు, గొంతునొప్పి, జలుబు వంటి సమస్యల నుండి ఈ టీ మంచి ఉపశమనాన్ని ఇస్తుంది.జలుబు నుండి చక్కటి ఉపశమనాన్ని కలిగించడంలో చమోమిలే టీ మనకు ఎంతగానో సహాయపడుతుంది. ఒక కప్పు చమోమిలే టీ ని తాగి చక్కగా విశ్రాంతిని తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల గొంతు నొప్పి, మంట, జలుబు నుండి ఉపశమనం కలుగుతుంది.యాంటీ బయాటిక్ లను వాడకుండా తరుచూ వీటిని వాడడం వల్ల భవిష్యత్తులో మనం అనేక దుష్ప్రభావాల బారిన పడకుండా ఉంటాము. కాబట్టి వీటికి బదులుగా జలుబు నుండి ఉపశమనాన్ని కలిగించే ఈ హెర్బల్ టీలను తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వీటిని తాగడం వల్ల జలుబు నుండి, జలుబు లక్షణాల నుండి చాలా ఈజీగా ఉపశమనం కలుగుతుంది.కాబట్టి ఖచ్చితంగా వీటిని తాగండి.



# వేడి నీటిని తాగడం ప్రయోజనమేనా?



వేడి నీటిని తాగడం వల్ల మనం చాలా రకాల అనారోగ్య సమస్యల నుండి చాలా సులభంగా బయటపడవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ వేడి నీటిని అసలు ఎవరు తాగాలి..? వేడి నీటిని తాగడం వల్ల ఏయే అనారోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు? పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. వేసవికాలం తప్ప మిగిలిన అన్ని కాలాల్లో నీటిని వేడి చేసి తీసుకోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు. అలాగే మలబద్దకం సమస్యతో బాధపడే వారు కూడా రోజూ ఉదయం గోరు వెచ్చని నీటిని తీసుకోవడం వల్ల సుఖ విరోచనం అవుతుంది. అలాగే కొందరిలో రోజూ ఉదయం పూట మాత్రమే గొంతు పట్టేసినట్టుగా ఉంటుంది. అలాంటి వారు కూడా గోరువెచ్చని నీటిని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.అలాగే గ్యాస్ సమస్యతో బాధపడే వారు కూడా వేడి నీటిని తాగడం వల్ల చక్కటి ఉపశమనం కలుగుతుంది. నీటిని గోరువెచ్చగా చేసుకుని కాఫీ తాగినట్టు కొద్ది కొద్దిగా తాగడం వల్ల గ్యాస్ త్వరగా బయటకు పోతుంది. నీళ్ల విరోచనాలతో బాధపడే వారు, వాంతులతో బాధపడే వారు, గొంతు ఇన్ఫెక్షన్ తో బాధపడే వారు, టాన్సిల్స్ సమస్యతో బాధపడే వారు, సైనస్ సమస్యతో బాధపడుతున్నప్పుడు నీటిని కాచి మరిగించి తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. మనం తాగే నీటిలో ఉండే క్రిములు నేరుగా ఇన్ఫెక్షన్ కు గురి అయిన భాగాల మీద దాడి చేసి సమస్యను మరింత తీవ్రతరం చేస్తాయి. కనుక ఇటువంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు నీటిని మరిగించి నిల్వ చేసుకోవాలి. అలాగే ఈ నీటిని మరలా తాగేటప్పుడు వేడి చేసుకుని తాగాలి. నీటిని తాగినప్పుడల్లా ఇలా వేడి చేసుకుని తాగడం వల్ల సమస్యల నుండి చక్కటి ఉపశమనం కలుగుతుంది. ముఖ్యంగా గొంతు ఇన్ఫెక్షన్, సైనస్, టాన్సిల్స్, నీళ్ల విరోచనాలు వంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు వేడి నీటిని కప్పులో పోసుకుని కాఫీ తాగినట్టు తాగాలి. ఇలా తాగడం వల్ల సమస్యలు త్వరగా తగ్గుతాయి.వీటితో పాటు ప్రేగు పూతలు, అల్సర్లు, ఆస్థమా, తుమ్ములు వంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు నీటిని గోరువెచ్చగా చేసుకుని తాగడం మంచిది. అలాగే గ్యాస్ సమస్యతో బాధపడే వారు కూడా వేడి నీటిని తాగడం వల్ల చక్కటి ఉపశమనం కలుగుతుంది.

# చెరుకు రసం తాగడం వల్ల లాభమా..!



వేసవికాలం వచ్చిందంటే చాలు ఈ సమయంలో ఎక్కువగా వేసవి నుంచి మనం రక్షించుకోవడానికి తగిన జాగ్రత్తలను మనం పాటిస్తూనే ఉంటాము.. ముఖ్యంగా మన ఆరోగ్యం క్షీణించకుండా శరీరం చల్లబడుతుందని వేసవి తాపం నుంచి బయటపడడానికి పలు రకాల జ్యూసులు కూడా తాగుతూ ఉంటాము.. అయితే ఈ సమయంలో చాలామంది ఎక్కువగా తాగేటువంటి వాటిలో చెరుకు రసం కూడా ఒకటి.. చెరుకు రసంలో మెగ్నీషియం ,జింక్, ఐరన్ ,క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు కూడా ఎక్కువగా లభిస్తాయి. ఇవి మన శరీరానికి కూడా చాలా ముఖ్యమైనవిగా చెప్పవచ్చు..చెరుకు రసం తరచు తాగడం వల్ల మనకు చాలా ప్రమాదం ఉంటుందట.. అందుకే చెరుకు రసం ఎక్కువగా తాగడం వల్ల లాభాల కంటే నష్టాలు ఎక్కువగా ఉంటాయని తెలుస్తోంది. చెరుకు రసం తాగడం వల్ల ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని అధ్యయనాలలో ఇందులోని క్యాలరీలు అధికంగా ఉండడం వల్ల చక్కెర స్థాయి ఎక్కువగా ఉండడం వల్ల రక్తంలో ఇది త్వరగా కలుస్తుందట. దీనివల్ల ఉబకాయం కూడా పెరుగుతుందని కొంతమంది పరిశోధకులు తెలియజేశారు. చెరుకు రసంలో ఉండేటువంటి పాలికోసనల్ పదార్థం వల్ల రక్తాన్ని చాలా పలుచగా చేస్తుంది. ఇది శరీరంలో ఉండేటువంటి రక్తం గడ్డ కట్టకుండా కూడా చేస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు గాయమైనప్పుడు రక్తం కారుతుంది తప్ప గడ్డకట్టకుండా చేస్తుందట. అందుకే చెరుకు రసాన్ని ఎక్కువగా తాగకపోవడమే మంచిది. యాంటీ ఆక్సిడెంట్ అధికంగా ఉండేటువంటి వాటిలో చేరుకు రసం కూడా ఉంటుంది అందుకే చెరుకు రసం కామెర్ల వ్యాధికి బెస్ట్ చికిత్స అని కూడా చెప్పవచ్చు అలాగే కాలేయాన్ని కూడా చాలా బలంగా ఉంచేలా చేస్తుంది. చెరుకు రసంలో వివిధ యాంటీ ఆక్సిడెంట్లు కాలేయాన్ని ఇన్ఫెక్షన్ నుంచి కూడా రక్షిస్తాయి. అలాగే కామెర్ల వ్యాధితో బాధపడుతున్నప్పుడు ఇవి మన శరీరంలోని ప్రోటీన్ ని సైతం విచ్ఛిన్నం అయ్యేలా చేస్తాయి. దీన్ని బట్టి ఏం చెప్పవచ్చు. అంటే చెరుకు రసం ఎక్కువగా తాగడం కంటే తగిన మోతాదులలో తీసుకోవడమే ఉత్తమం.

# తాటి ముంజలు ప్రయోజనాలు



మార్చిలోనే ఎండలు స్టార్ట్ అయిపోయాయి. భానుడి భగభగలు రోజు రోజుకు పెరిగిపోతూ ప్రజలు భయాందోళనకు గురి చేస్తున్నాయి కానీ తగ్గడం లేదు. వచ్చే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ కీలక సూచన చేసింది.దీంతో చాలా మంది అప్పుడే సమ్మర్ డైట్ స్టార్ట్ చేశారు. వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అలాగే ఎండ ఉన్న సమయంలోనే ఎక్కువగా ఇంట్లోనే ఉండటానికి ప్రయత్నిస్తున్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రాకుండా ఇంట్లో చల్లటి పానీయాలు తాగుతూ రెస్ట్ తీసుకుంటున్నారు. ఇక చిన్న పిల్లలు, వృద్ధులైతే సాయంత్రం వేళలో తప్ప ఎక్కువగా బయట తిరగడం లేదు. ఉద్యోగాలు చేసేవారికి ఎంత ఎండలు ఉన్నప్పటికీ వెళ్లక తప్పడం లేదు. అయితే ఎండాకాలం మొత్తం శరీరాన్ని చలువ చేసే వాటిని మాత్రమే తింటుంటారు. వేసవిలో మామిడి కాయలు, పుచ్చకాయలు, తాటి ముంజలు, కొబ్బరి బొండాలు వంటివి అందుబాటులో ఉంటాయి. ఇందులో తాటి ముంజలు చిన్న పెద్ద వయసుతో సంబంధం లేకుండా ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే ఇవి కేవలం సమ్మర్‌లోనే దొరుకుతాయి కాబట్టి ఇవి ఎప్పుడెప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్నారు. ప్రకృతి నుంచి వస్తాయి కాబట్టి కల్తీ లేనివి, స్వచ్ఛమైనవిగా చెబుతుంటారు. తాటి ముంజలు మండుటెండల నుంచి మంచి ఉపశమనం కలిగించడంతో పాటుగా శరీరానికి పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగిస్తాయి.

# ఉసిరికాయతో జరిగే మార్పులు



మన చుట్టూ పరిసరాలలో దొరికేటువంటి పండ్లు ఆకుకూరలతోనే మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.. ముఖ్యంగా ఎన్నో రకాల పోషకాలు ఆరోగ్య ప్రయోజనాలు అందించే పనులు అందుబాటులోనే ఉన్నవి..ముఖ్యంగా ఇందులో ఉసిరికాయలు కూడా ఒకటి.. ఇవి ఆరోగ్య ప్రయోజనానికి దివ్య ఔషధంలా పనిచేస్తాయి. ఆయుర్వేద వైద్యంలో చాలా కాలంగా ఎన్నో సమస్యలకు సైతం ఉసిరిని ఉపయోగిస్తూ ఉన్నారు. వీటితో జ్యూస్ చేసుకొని తాగడం లేకపోతే ఊరగాయ చేసుకోవడం ఉసిరి పొడిని చేసుకొని తాగడం వల్ల కూడా మంచి ఉపయోగాలు ఉన్నాయి.రోజుకొక ఉసిరి పండును తింటే శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. ఉసిరిలో పాలిఫెనాల్స్.. టానిన్, యాంటీ ఆక్సిడెంట్ పుష్కలంగా ఉన్నాయి.. ఇవన్నీ శరీరంలో హానికరమైనటువంటి ఫ్రీ రాడికల్స్ నుంచి బయటపడేలా చేస్తాయి.. రోజుకొక ఉసిరి పండు తినడం వల్ల శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గుతుంది. దీనివల్ల కణాల వినాశనం కూడా తగ్గుతుందట.. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఎటువంటి ప్రమాదం ఉండదు.. ఉసిరిలో ఉండేటువంటి విటమిన్-%జ% రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది.. అలాగే కీళ్లు ఆరోగ్యంగా ఉండడానికి కూడా ఉసిరి చాలా సహాయపడుతుంది. ఇందులో ఉండేటువంటి యాంటీ ఆక్సిడెంట్లు దివ్య ఔషధంగా పనిచేస్తాయి.. ఉసిరికాయను తింటూ ఉండడం వల్ల రక్తంలో ఉండేటువంటి షుగర్ లెవెల్స్ ని కూడా నియంత్రిస్తుంది.. మధుమేహం ఉన్నవారు వీటిని తినడం చాలా మేలు చేస్తుంది. ఇది ఇన్సులిన్ గా ఉపయోగపడుతుంది. రక్తంలో గ్లూకోస్ లెవ్స్ ను కూడా చాలా స్థిరంగా ఉంచేలా చేస్తుంది. ఉసిరిని తినడం వల్ల మలబద్ధక సమస్యను కూడా దూరం చేసుకోవచ్చు. దీనివల్ల మలవిసర్జన కూడా చాలా సాఫీగానే వెళుతుందట.. దీనివల్ల అజీర్ణం ఉబ్బరం వంటి లక్షణాలను కూడా తగ్గిస్తుంది. ఉసిరికాయ కొలెస్ట్రాల్ లేవాలను కూడా తగ్గించడంలో చాలా ఉపయోగపడుతుంది రక్తప్రసరణ మెరుగు పరచడమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది.. ఇందులో ఉండేటువంటి యాంట్రీ ఇంప్లమెంటరీ లక్షణాలు హార్ట్ ఎటాక్గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి..

# స్థానిక వార్తలు

## భారీ పెట్టుబడులకు వేదాంతా సై




**న్యూఢిల్లీ:** మైనింగ్ రంగ ప్రయివేట్ దిగ్గజం వేదాంతా లిమిటెడ్ వివిధ బిజినెస్‌లలో 6 బిలియన్ డాలర్లను ఇన్వెస్ట్ చేయనుంది. అల్యూమినియం, జింక్, ముడిఇనుము, స్టీల్, చమురు, గ్యాస్ తదితర విభిన్న విభాగాలపై పెట్టుబడులు వెచ్చించేందుకు ప్రణాళికలు వేసింది. తద్వారా వార్షికంగా కనీసం 2.5 బిలియన్ డాలర్ల నిర్వహణ లాభాన్ని(ఇబిటా) జత చేసుకోవాలని చూస్తున్నట్లు ఇన్వెస్టర్ల సమావేశంలో కంపెనీ అత్యున్నత అధికారులు వెల్లడించారు. పైప్‌లైన్‌లో 50 యాక్టివ్ ప్రాజెక్టులుసహా విస్తరణ ప్రణాళికలున్నట్లు తెలియజేశారు. ఇవి కంపెనీ వృద్ధికి దోహదం చేస్తాయని, తద్వారా 6 బిలియన్ డాలర్ల ఆదాయానికి వీలున్నట్లు పేర్కొన్నారు. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023-24)లో సాధించే వీలున్న 5 బిలియన్ డాలర్ల ఇబిటాను వచ్చే ఏడాది(2024-25) 6 బిలియన్ డాలర్లకు పెంచనున్నట్లు అంచనా వేశారు. ఈ బాటలో 2027కల్లా 7.5 బిలియన్ డాలర్ల ఇబిటాను సాధించవచ్చని ఆశిస్తున్నారు. రానున్న 25ఏళ్లలో విభిన్న స్థాయికి కంపెనీ చేరనున్నట్లు వేదాంతా చైర్మన్ అనిల్ అగర్వాల్ ఇన్వెస్టర్లకు తెలియజేశారు. విభిన్న ప్రాజెక్టులపై 6 బిలియన్ డాలర్లను ఇన్వెస్ట్ చేస్తున్నట్లు అనిల్ సోదరుడు, కంపెనీ వైస్‌చైర్మన్ నవీన్ అగర్వాల్ పేర్కొన్నారు. ఇది 6 బిలియన్ డాలర్ల అదనపు టర్నోవర్‌కు దారిచూపనున్నట్లు, వార్షికప్రాతిపదికన ఇబిటా 2.5-3 బిలియన్ డాలర్లవరకూ అదనంగా బలపడనున్నట్లు వివరించారు.

## ఎన్‌సీఎల్‌ఏటీకి ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్




**న్యూఢిల్లీ:** రుణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ తాజాగా జాతీయ కంపెనీ చట్ట అపీలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ)ని ఆశ్రయించింది. గ్రూప్ కంపెనీలను ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారు(విల్‌ఫుల్ డిఫాల్టర్)గా ప్రకటించేందుకు ప్రభుత్వ రంగానికి చెందిన 11 రుణదాత సంస్థలు చర్యలు ప్రారంభించడంతో రక్షణ కల్పించమంటూ అపీలేట్‌కు అత్యవసర దరఖాస్తు చేసుకుంది. రుణదాతలను నిలువరించమని అభ్యర్థిస్తూ ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ కొత్త బోర్డు ఎన్‌సీఎల్‌ఏటీకి ఫిర్యాదు చేసింది. బ్యాంకులు ఎన్‌సీఎల్‌ఏటీ గత ఆదేశాలను పాటించకపోవడం వల్ల నష్టపోయినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఆర్‌బీఐ నిబంధనల ముసుగులో గ్రూప్ కంపెనీల డైరెక్టర్లను బ్యాంకులు వేధిస్తున్నాయని తెలిపింది. విల్‌ఫుల్ డిఫాల్టర్ గుర్తింపు కమిటీముందు వ్యక్తిగత హాజరుకు డిమాండు చేస్తూ బ్యాంకులు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొంది. క్రిమినల్ చర్యలు తీసుకోనున్నట్లు బెదిరించడంతోపాటు .. ప్రస్తుత డైరెక్టర్లు గ్రూప్ కంపెనీలను విల్‌ఫుల్ డిఫాల్టర్లుగా ప్రకటించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించింది.

# భారత్‌లో భారీ నిక్షేపాలు..
# తేలిగ్గా, దృఢంగా మార్చే ధాతువు


జమ్ము కశ్మీర్‌లో లిథియం గనులు బయటపడిన విషయం తెలిసిందే. దక్షిణాన కర్ణాటకలోనూ లిథియం దొరుకుతుందట.. అయితే ఏంటీ.. అదేమన్నా బంగారమా? అనుకుంటున్నారా.. బంగారం కన్నా ఎక్కువే. చేతిలోని స్మార్ట్‌ఫోన్, కొత్తగా కొనుక్కున్న ఎలక్ట్రిక్ కారు, ఇంటి పైకప్పుమీది సోలార్ పవర్ యూనిట్..చివరికి పంటలకు వాడే ఎరువుల వరకూ లిథియం అవసరం లేని రంగం లేదు. దాంతో ఏటా వేలకోట్లు వెచ్చించి విదేశాల నుంచి కొనుక్కుంటున్నాం. అలాంటిది తాజాగా మనదేశంలోనే దాని నిక్షేపాలు బయటపడుతుండటం విశేషం. కరెంటు లేకపోయినా సెల్ ఫోను పనిచేస్తుంది. కారణం అందులో బ్యాటరీ ఉంటుంది. ఫోను ఒక్కటే కాదుబీ ల్యాప్‌టాప్, డిజిటల్ కెమెరా, ఎమర్జెన్సీ లైట్, పిల్లల బొమ్మలు, ఎలక్ట్రిక్ స్కూటర్, రోబో క్లీనర్.. ఇలా ప్రస్తుతం వాడే మరెన్నో పోర్టబుల్, స్మార్ట్ పరికరాలను చార్జింగ్ చేస్తూనే ఉంటారు. కరెంట్ ప్రతి సమయాల్లో, ప్రతి ప్రదేశాల్లో అందుబాటులో ఉండకపోవచ్చు. పైగా ఎక్కడికంటే అక్కడికి వెంట తీసుకెళ్లడమూ సాధ్యం కాదు. అందుకే బ్యాటరీల రూపంలో ఇంధనాన్ని నిల్వ చేస్తున్నారు. ఆ బ్యాటరీలు కూడా కొంతకాలం క్రితం వరకూ పెద్దసైజులో చాలా బరువుగా ఉండేవి. వాటిని తేలికగా ఉండేలా చేయడమే కాకుండా స్మార్ట్ ఫోన్ నుంచి విద్యుత్ వాహనాల వరకూ విప్లవాత్మకమైన మార్పులకు రంగాన్ని సిద్ధం చేసింది లిథియం అయాన్ బ్యాటరీలే. రసాయన శక్తిని విద్యుత్ శక్తిగా మార్చే గుణం లిథియంకి ఉంది. కొత్తలో



పెద్దసైజులో తయారైన మొబైల్ ఫోను ఇప్పుడు చేతిలో ఇమిడేలా చిన్నగా వచ్చిందంటే అది లిథియంతో తయారవడమే అందుకు కారణం. కారుకి లెడ్ యాసిడ్ బ్యాటరీ వాడితే అది 4000 కిలోల బరువు ఉంటుంది. అదే లిథియం బ్యాటరీ అయితే 600 కిలోలే. అంత తేడా ఉంది కాబట్టే ఈ లోహానికి ఒక్కసారిగా బోలెడు ప్రాధాన్యం లభించింది.

# 52 శాతం పెరిగిన ఓటీటీ కంటెంట్ వ్యయం

ఓవర్-ది-టాప్ (ఓటీటీ) కంటెంట్ వ్యయం 2023లో 52శాతం పెరిగింది. గతేడాది క్రీడా హక్కుల విలువలు రెండింతలు పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం రూ. 12,500 కోట్ల మొత్తం ఓటీటీ కంటెంట్ వ్యయంలో క్రీడాహక్కుల వ్యయం దాదాపు 51శాతంగా ఉంది. ఫిక్కీ ఈవై మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ నివేదిక ప్రకారం, మొత్తం ఓటీటీ ఖర్చులలో 24శాతం సినిమా హక్కులకు కేటాయించగా, అసలు కంటెంట్‌పై కేవలం పావు వంతు మాత్రమే ఖర్చు చేయబడింది. అయినప్పటికీ, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు మొత్తం కంటెంట్ గంటలలో కనిష్ట వృద్ధిని సాధించాయి. 2022 స్థాయిలతో పోలిస్తే 3,000 గంటల వద్ద స్థిరంగా ఉన్నాయి. అధిక మూలధన వ్యయం, పరిమిత మానిటైజేషన్‌కు క్రీడా హక్కులు పర్యాయ పదంగా మారాయి. ఈ విభాగంతో పోల్చిచూస్తే, వినోదపు షోలు, సినిమాలు వంటి క్రీడాయేతర అసలైన కంటెంట్‌ను ఉత్పత్తి చేయడానికి అయ్యే ఖర్చు నామమాత్రమే. ప్రసార సేవలు తమ వ్యూహాలను పునరుద్ధరిస్తాయని, ఏడాది పొడవునా సంబంధితంగా ఉండటానికి టోర్నమెంట్‌లకు ముందు, తర్వాత మరింత బలవంతపు కంటెంట్ స్లాట్‌లలో పెట్టుబడి పెట్టాలని మీడియా, వినోద పరిశ్రమ నిపుణులు తెలిపారు. 2023లో, భారతదేశంలో చెల్లింపు ఓటీటీనియోగదారులు 86-108 మిలియన్లుగా అంచనా వేయబడ్డారు. అంతకు ముందు సంవత్సరం అంచనాల కంటే ఈ సంఖ్య తక్కువ. ప్రాంతీయ ఓటీటీలు అభివృద్ధి, విస్తరణ, సంస్కరణలు చిన్న-పట్టణ ప్రేక్షకులకు అందించడం వల్ల ఉత్పత్తి చేయబడిన మొత్తం కంటెంట్‌లో దేశీయ కంటెంట్ వాటా 55శాతానికి పెరుగుతుందని భావిస్తున్నారు. ఇది ప్రాంతీయ కంటెంట్ ఉత్పత్తి వ్యయం పెరగడానికి కూడా దారితీయవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.




# స్పోర్ట్స్

## బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీపై కీలక నిర్ణయం.. 32 ఏండ్లలో ఇదే ఫస్ట్

గతకొంత కాలంగా టెస్టు క్రికెట్‌లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇంగ్లండ్ బజ్ బాల్ ఆటతో సుదీర్ఘ ఫార్మాట్ గతినే మార్చేయగా.. బీసీసీఐ సైతం టెస్టు క్రికెట్ ఆడేవాళ్ల మ్యాచ్ ఫీజు పెంచేసింది. అంతేకాదు 147 ఏండ్ల చరిత్ర కలిగిన టెస్టు క్రికెట్‌ను బతికించేందుకు భారత్, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డులు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ప్రతిష్ఠాత్మక బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో ఐదు మ్యాచ్‌లు నిర్వహించేందుకు అంగీకరించాయి. దాంతో, 32 ఏండ్ల తర్వాత టీమిండియా, ఆసీస్‌లు ఐదు మ్యాచ్‌ల సిరీస్ ఆడనున్నాయి. 1991-92లో ఇరుజట్ల మధ్య చివరిసారి ఐదు మ్యాచ్‌ల బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ జరిగింది. ఆ తర్వాత నుంచి నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌నే నిర్వహిస్తూ వస్తున్నారు. 'టెస్టు క్రికెట్‌ను బతికించాలనే ఉద్దేశంతోనే ఐదు టెస్టుల సిరీస్ ఆలోచన చేశాం. దాంతో, సుదీర్ఘ ఫార్మాట్‌ను అభిమానులు మునపటిలానే ఆదరిస్తారని భావిస్తున్నాం' అని బీసీసీఐ సెక్రటరీ జై షా తెలిపాడు.

### నాలుగేండ్లుగా టీమిండియానే

ఈ ఏడాది టీ20 వరల్డ్ కప్ తర్వాత టీమిండియా టెస్టు సిరీస్ కోసం ఆస్ట్రేలియా వెళ్లనుంది. ఇరుజట్ల మధ్య జరిగే తొలి టెస్టుకు సిడ్నీ ఆతిథ్యమివ్వనుంది. అయితే.. గత నాలుగేండ్లుగా బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో భారత్ ఆధిపత్యం నడుస్తోంది. ఈ నాలుగు పర్యాయాలు టీమిండియానే విజేతగా నిలిచింది. 2018-19, 2021-22లో వరుసగా ఆసీస్ గడ్డపై టీమిండియా సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించింది. అంతేకాదు నిరుడు స్వదేశంలో జరిగిన బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో భారత్ సిరీస్ విజేతగా అవతరించింది.



## ఢిల్లీ పేస్‌గుర్రం ఎంట్రీ..
## టీమ్ హెూటల్‌లో ఘన స్వాగతం



ఐపీఎల్ పదిహేడో సీజన్‌ను ఓటమితో ఆరంభించిన ఢిల్లీ క్యాపిటల్స్ కు గుడ్‌న్యూస్. ఆ జట్టు స్టార్ పేసర్ అన్రిచ్ నార్జ్ భారత్‌లో అడుగుపెట్టాడు. నిరుడు గాయాల కారణంగా సీజన్ మొత్తానికి దూరమైన నార్జ్ సోమవారం ఢిల్లీ జట్టుతో కలిశాడు. ఇషాంత్ శర్మ గాయపడడంతో ఆందోళనలో పడిన పంత్ సేనకు నార్జ్ రాకతో నోట్లో చక్కెర పోసినట్టయింది. దాంతో, టీమ్ హెూటల్‌లో అతడికి ఘన స్వాగతం లభించింది. దక్షిణాఫ్రికా ప్రధాన పేసర్ అయిన నార్జ్ నిరుడు గాయపడ్డాడు. దాంతో, వన్డే వరల్డ్ కప్‌తో పాటు టీమిండియా సిరీస్‌కు సైతం దూరమయ్యాడు. ఈ మధ్యే కోలుకున్న నార్జ్ స్వదేశంలో మూడు టీ20 మ్యాచ్‌లు ఆడి తన ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. అయితే.. ఐపీఎల్‌లో ఢిల్లీ తొలి మ్యాచ్ సమయానికి అతడు భారత్‌కు రాలేపోయాడు. ఐపీఎల్ 17వ సీజన్‌తో రిషభ్ పంత్ పునరాగమనం చేశాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 18 పరుగులే చేసినా స్టంపింగ్‌తో ఆకట్టుకున్నాడు. అయితే.. 174 పరుగుల ఛేదనలో పంజాబ్ అద్భుత విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో మార్చి 28న మంగళవారం రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. 'హెూలీ' సందర్భంగా ఢిల్లీ ఆటగాళ్లు రంగుల్లో మునిగి తేలారు. కెప్టెన్ రిషభ్ పంత్, ఓపెనర్ డేవిడ్ వార్నర్‌లు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు.

## ఐపీఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లు అభిమానులను మునివేళ్లపై నిలబెడుతున్నాయి. అన్ని జట్లు మైదానంలో నువ్వానేనా అన్నట్టు తలపడుతూ అసలైన క్రికెట్ మజాను అందిస్తున్నాయి. ఈ సమయంలోనే ఐపీఎల్ 17వ సీజన్ పూర్తి షెడ్యూల్ వచ్చేసింది. టోర్నీ ఆరంభానికి ముందు తొలి విడత షెడ్యూల్ విడుదల చేసిన బీసీసీఐ తాజాగా పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల నగారా మోగినప్పటికీ ఈసారి మొత్తం 74 మ్యాచ్‌లను భారత్‌లోనే నిర్వహిస్తామని స్పష్టం చేసింది. అంతేకాదు క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌లకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదిక కానుందని తెలిపింది. ఇక ఫైనల్ ఫైట్‌ను అందరూ ఊహించినట్టుగానే చెన్నైలోని చెపాక్ స్టేడియంలో నిర్వహించనున్నారు. మే 26వ తేదీన టైటిల్ పోరు జరిగే చాన్స్ ఉంది.

### తెల్లారే రెండో విడత

ఏప్రిల్ 7వ తేదీన మొదటి విడత మ్యాచ్‌లు ముగిసిన తెల్లారే రెండో విడత ప్రారంభం కానుంది. ఏప్రిల్ 8వ తేదీన చెన్నై సూపర్ కింగ్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు తలపడనున్నాయి. మే 21వ తేదీన క్వాలిఫయర్ 1, మే 22న ఎలిమినేటర్ పోరు జరుగనుంది. చెపాక్ స్టేడియంలో మే 24వ తేదీన క్వాలిఫయర్ 1, మే 26న ఫైనల్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. నిరుడు గుజరాత్, చెన్నై జట్లు ఫైనల్ చేరినందున క్వాలిఫయర్, ఫైనల్ మ్యాచ్‌లను అహ్మదాబాద్, చెపాక్‌లో జరపాలని బీసీసీఐ నిర్ణయించింది.





# భారతీయ సినిమాకు కొత్త రంగులు..

**రాంచరణ్ ఆర్సీ 17 అదిరిపోయే అనౌన్స్‌మెంట్**

టాలీవుడ్ సూపర్ హిట్ కాంబినేషన్ సుకుమార్ –రాంచరణ్  రంగస్థలం లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ఈ ఇద్దరి కాంబోలో ఆర్సీ 17 రాబోతుందని ఇప్పటికే అప్‌డేట్ ఇచ్చారు మైత్రీ మూవీ మేకర్స్. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం హోలీ సందర్భంగా ఆర్సీ 17కు సంబంధించి అధికారిక ప్రకటనను షేర్ చేశారు. భారతీయ సినిమాకు కొత్త రంగులు అద్దడానికి ఆర్సీ 17 రెడీ అవుతోంది.  భూమిని బద్దలు కొట్టే గొప్ప పని కోసం బలమైన శక్తులు (రాంచరణ్, సుకుమార్, డీఎస్పీ క్రేజీ కాంబో) తిరిగి కలుస్తాయి.. అంటూ రాంచరణ్, సుకుమార్ హోలీ సెలబ్రేషన్స్‌లో ఉన్న స్టిల్‌ను మైత్రీ మూవీ మేకర్స్ షేర్ చేశారు. రంగస్థలం చిత్రానికి అదిరిపోయే ఆల్బమ్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మరోసారి సంగీతం అందిస్తుండటం విశేషం. ఇప్పటికే ఆర్ఆర్ఆర్‌లో వన్ ఆఫ్ ది లీడ్ యాక్టర్‌గా గ్లోబల్ స్టార్ ఇమేజ్‌ను సంపాదించుకున్న రాంచరణ్.. ఈ సారి డైరెక్ట్‌గా వరల్డ్ బాక్సాఫీస్‌ను షేక్ చేసేందుకు రెడీ అవుతున్నట్టు చెప్పకనే చెబుతున్నారు మేకర్స్. రాంచరణ్ ప్రస్తుతం ఆర్సీ 15గా తెరకెక్కుతున్న గేమ్ ఛేంజర్‌లో నటిస్తున్నాడు. శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. గేమ్ ఛేంజర్‌లో కియారా అద్వానీ ఫీ మేల్ రోల్ పోషిస్తుండగా.. అంజలి , ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, సముద్రఖని, నవీన్ చంద్ర, జయరాయ్, సునీల్ ఇతర కీ రోల్స్ పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు. మరోపైపు ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన డైరెక్షన్‌లో ఆర్సీ 16 మూవీ చేస్తున్నాడు. ఈ చిత్రానికి పాపులర్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో రాబోతున్నఈ మూవీని సుకుమార్ రైటింగ్స్–మైత్రీ మూవీ మేకర్స్–వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కించనున్నాయి.

# “గామి” హీరోయిన్ సంచలన వ్యాఖ్యలు!




అచ్చ తెలుగు సోయగం.. చాందిని చౌదరి! తీర నగరం విశాఖలో పుట్టిపెరిగిన ఈ భామ.. లఘుచిత్రాలతో కెరీర్ మొదలుపెట్టింది. ‘కేటుగాడు’తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి..’మను’తో విమర్శకుల ప్రశంసలు అందుకున్నది. ‘కలర్ ఫొటో’తో యూత్‌లో క్రేజ్ సంపాదించుకున్నది. తాజాగా.. విశ్వక్‌సేన్‌తో కలిసి ‘గామి’ చిత్రంలో పెద్దపెద్ద సాహసాలే చేసింది. అందం.. అభినయంతో టాలీవుడ్‌లో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ తెలుగమ్మాయితో మాటా ముచ్చట.నా అభిమాన దర్శకుడు మణిరత్నం. ఎప్పటికైనా ఆయన దర్శకత్వంలో నటించాలన్నది నా కల. అన్ని జానర్స్ సినిమాలు చేయాలన్నదే నా లక్ష్యం.నేను చిన్నప్పుడు త్రోబాల్ బాగా ఆడేదాన్ని. అందులో చాంపియన్‌ను కూడా! కథలు కూడా బాగా రాసేదాన్ని. పెద్దయ్యాక రైటర్‌గా స్థిరపడాలని అనేకునేదాన్ని. ఇండస్ట్రీలో నటన తర్వాత.. దర్శకత్వం చేయాలన్నది నా డ్రీమ్ ప్లాట్‌ఫామ్ ఏదైనా.. మంచి పాత్ర ఉంటే తప్పకుండా చేస్తాను. ఈ పాత్రే చేయాలన్న నిబంధన ఏదీ పెట్టుకోలేదు. కానీ, నాకు ఇబ్బందిగా అనిపిస్తే మాత్రం.. ఎంత డబ్బు ఇచ్చినా చేయను.సమయం ఎంతో విలువైనది. సినిమా పరిశ్రమలో దాని విలువ మరింత ఎక్కువ. అయితే, ఒక నిర్మాత వల్ల రెండేళ్ల సమయం వృథా చేసుకోవాల్సి వచ్చింది. లేకుంటే.. ఈపాటికి ఇంకా మంచిస్థాయిలో ఉండేదాన్ని. కొన్ని కథలు విన్నప్పుడు.. నన్ను నేను నియంత్రించుకోలేను. ‘గామి’ అలాంటిదే! ఈ కథ విన్నప్పుడే.. ఈ చిత్రంలో తప్పకుండా భాగం కావాలని ఫిక్సయ్యాను. మామూలుగా అయితే.. ఒక కథకు ఓకే చెప్పడానికి నేను కొంచెం టైమ్ తీసుకుంటాను. ‘గామి’కి మాత్రం వెంటనే ఓకే చెప్పేశాను. నా మనసుకు చాలా తృప్తినిచ్చిన సినిమా ఇది.’గామి’ ప్రయాణమంతా ఓ సాహస యాత్రలా సాగింది. హిమాలయాల్లో మైనస్ 40 డిగ్రీల ఉష్ణోగ్రతలో షూటింగ్ చేశాం. అక్కడ ఆక్సిజన్ చాలా తక్కువ ఉంటుంది. విశ్వక్, నేను ఆక్సిజన్ ట్యాంక్స్ పట్టుకుని వెళ్లి.. నటించాల్సి వచ్చేది. కొన్ని సీన్స్‌లో రోప్స్ సహాయంతో వేలాడటం.. కొండల మీదినుంచి దూకడంలాంటి సాహసాలు కూడా చేయాల్సి వచ్చింది.ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలనే లక్ష్యంతోనే పనిచేస్తాం. అందుకోసం ఎంతో కష్టపడతాం. జయాపజయాలు మన చేతుల్లో ఉండవు. వాటితో సంబంధం లేకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ.. పనిలో సాగిపోవాలన్నదే నా సిద్ధాంతం.పరిశ్రమకు వచ్చి అప్పుడే పదేళ్లు పూర్తయ్యాయంటే.. నమ్మలేకుండా ఉన్నా! కొత్తలో ఎవరితో.. ఎలా మాట్లాడాలో కూడా సరిగ్గా తెలిసేది కాదు. కానీ, ఈ పదేళ్ల ప్రయాణంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. అయితే, ఈ ప్రయాణం ఇక్కడితోనే ఆగిపోయేది కాదు. పరిశ్రమ నన్ను గుర్తుంచుకునేలా.. ఏదో



# రెండో పెళ్లి వార్తలపై మీనా ఫైర్

సీనియర్ హీరోయిన్ మీనా సోషల్ మీడియా వార్తలపై ఫైర్ అయ్యారు. డబ్బు కోసం ఎంతకైనా దిగజారుతారా అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. తనలా చాలా మంది ఒంటరి ఆడవాళ్ళు ఉన్నారని దయచేసి వారి గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడకండి అంటూ మంది పడ్డారు.ఇంతకీ అసలు విషయం ఏంటంటే.. కొద్దిరోజుల క్రితం మీనా భర్త అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఇక అప్పటినుండి ఆమె రెండో పెళ్లిపై సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతూనే ఉన్నాయి.ఇప్పటికే పలుమార్లు ఈవార్తలపై క్లారిటీ ఇచ్చారు మీనా. అయినప్పటికీ ఆ వార్తలు ఆగకపోవడంతో తాజాగా స్పందించారు ఆమె. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మీనా సోషల్ మీడియాలో వార్తలపై ఘాటుగా స్పందించారు.. ఈ మధ్య సోషల్ మీడియాలో డబ్బుల కోసం ఎవరి ఇష్టంవచ్చినట్లు వారు రాస్తున్నారు. రోజురోజుకి మీడియా దిగజారిపోతోంది. నిజాలు తెలుసుకొని రాస్తే అందరికీ మంచిది. ఈ దేశంలో నాలా భర్తని కోల్పోయిన ఆడవాళ్లు చాలా మంది ఉన్నారు. దయచేసి వాళ్ళ గురించి కూడా అలా రాయకండి. ప్రస్తుతం నాకు రెండో పెళ్లిపై ఆలోచన లేదు. నా తల్లిదండ్రులు, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నాను. భవిష్యత్తులో జరగబోయే వాటి గురించి ఇప్పుడెలా చెప్పగలను. ఒకవేళ రెండో పెళ్లి చేసుకునే ఉద్దేశం ఉంటే నేనే స్వయంగా ప్రకటిస్తాను.. అంటూ చెప్పుకొచ్చారు మీనా. ప్రస్తుతం మీనా చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఇండియన్ 2, ఇండియన్ 3 షూట్ అప్పుడే పూర్తయిందా..?



ఉలగనాయగన్ కమల్‌హాసన్  బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ స్టార్ యాక్టర్ ఖాతాలో ఇండియన్ 2  థగ్ లైఫ్, %ఖఎ%233 సినిమాలున్నాయి. అంతేకాదు ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న కల్కి %ఖుశ్రీఎఱ 2898 ూణ%లో కీలక పాత్రలో నటిస్తున్నాడు కమల్ హాసన్. ఈ సినిమాలన్నీ లైన్‌లో ఉండగానే.. అప్పుడే ఇండియన్ 3కి సంబంధించిన వార్తలు కూడా నెట్టింట హల్ చల్ చేస్తూనే ఉన్నాయి. సీక్వెల్‌తోపాటే ఇండియన్ 3 షూటింగ్ కూడా కొనసాగుతుందని ఇప్పటికే వన్ ఆఫ్ ది లీడ్ యాక్టర్ బాబీ సింహా చెప్పాడు. దీంతో ఇండియన్ 3పై నెలకొన్న డైలామాకు చెక్ పడ్డది. ఇటీవలి ఇంటర్వ్యూలో కమల్ హాసన్ ఇండియన్ 2, ఇండియన్ 3 సినిమాల గురించి ఆసక్తికర అప్‌డేట్ అందించాడు. ఈ రెండు ప్రాజెక్టుల షూటింగ్‌ను పూర్తి చేశాం. ప్రస్తుతం ఇండియన్ 2 పోస్ట్ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఇండియన్ 2 పనులు పూర్తయిన వెంటనే వీలైనంత త్వరగా ఇండియన్ 3 పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుపెట్టనున్నట్టు చెప్పాడు. దీంతో కమల్ అండ్ శంకర్ టీం ఇండియన్ ఫ్రాంచైజీ కోసం ఇంత సమయం తీసుకోవడం సరైనదేనని చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఇండియన్ 2లో కాజల్ అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. బాబీ సింహా, సిద్దార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, సముద్రఖని ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ –రెడ్ జియాంట్ మూవీస్ పై ఉదయనిధి స్టాలిన్–సుభాస్కరన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన ఇండియన్ 2 ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచుతోంది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com